## స్థానిక సమరానికి బీజేపీ సై

రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రపతి, గవర్నర్ల పేర్లతో ఇప్పటివరకు ఎన్నికలను అనవసరంగా ఆలస్యం చేసిందని రాంచందర్ రావు విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఇప్పుడు రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా పూర్తి విరక్తితో ఉన్నారని ఆయన ఆరోపించారు.


# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | మంగళవారం | 30-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:66 | పేజీలు: 199 | వెల: రూ.1/-


# కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై
# రాజీపడే ప్రసక్తి లేదు

### సాగునీటి వినియోగదారుల సంఘాల అంశాన్ని పరిశీలిస్తున్నామన్న మంత్రి

- సాగునీటి సంఘాలతో చెరువులు, కాలువలు నిర్వహించాలని సీఎం నిర్ణయించారని వెల్లడి
- అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచారన్న కర్ణాటక నిర్ణానికి వ్యతిరేకంగా వాదనలు వినిపిస్తామన్న మంత్రి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్29,(నిజం చెప్పుతాం)**
కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై రాజీపడే ప్రసక్తి లేదని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, సాగునీటి వినియోగదారుల సంఘాల అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. సాగునీటి సంఘాలతో చెరువులు, కాలువలను నిర్వహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని ఆయన వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం దీనిపై నిర్ణయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మొదట చెరువులతో ప్రారంభించి పెద్ద ప్రాజెక్టుల వరకు విస్తరిస్తామని ఆయన తెలిపారు. ప్రతి సంఘానికి నీటి పారుదల శాఖ నుంచి ఒక అధికారి కన్వీనర్‌గా ఉంటారని వెల్లడించారు. రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్, సభ్యులతో చర్చించిన తర్వాత సంఘాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచాలన్న కర్ణాటక నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో వాదనలు వినిపిస్తామని ఆయన అన్నారు. తుమ్మిడిహట్టి ఆనకట్ట కోసం సవరణలతో డీపీఆర్ సిద్ధం చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కేబినెట్ ఆమోదం తర్వాత ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు చేపడతామని మంత్రి పేర్కొన్నారు. ప్రాజెక్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అల్మట్టి ఎత్తు పెంచవద్దనే అంశంపై సుప్రీంకోర్టులో స్టే ఉందని తెలిపారు.



## సరూర్ నగర్ భారీ బతుకమ్మకు
# రెండు గిన్నిస్ రికార్డులు

- అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డులు
- ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుక
- హాజరైన మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్,సెప్టెంబర్29,(నిజం చెప్పుతాం)**
తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగ రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది. హైదరాబాద్‌లోని సరూర్ నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవం ఈ ఘనత సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అలాగే అతిపెద్ద బతుకమ్మగా ఈ కార్యక్రమం రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధన లక్ష్యంగా సరూర్ నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మను ప్రత్యేకంగా రూపొందించారు. అనంతరం, ఒకేసారి 1354 మంది మహిళలు బతుకమ్మ ఆడారు



## కేరళను వణికిస్తున్న బ్రెయిన్
# ఈటింగ్ అమీబా

- బ్రెయిన్ ఈటింగ్ అమీబాతో కేరళలో 20 మంది మృతి
- ఇప్పటి వరకు 69 కేసుల నమోదు
- మృతుల్లో మూడు నెలల పసికందు కూడా


**సెప్టెంబర్29,(నిజం చెప్పుతాం)**
'బ్రెయిన్-ఈటింగ్ అమీబా'గా పిలుస్తున్న నాగ్లేరియా ఫౌలెరీ కారణంగా ప్రైమరీ అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ (పీఏఎం) వ్యాధి కేరళను వణికిస్తోంది. తాజా గణాంకాల ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు రాష్ట్రంలో 69 కేసులు నమోదు కాగా, వారిలో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ వ్యాధికి గురైనవారిలో మూడు నెలల పసికందు నుంచి 91 ఏళ్ల వృద్ధుల వరకు ఉండటం గమనార్హం. ఈ అమీబా వెచ్చని, నిల్వ ఉన్న మంచినీటిలో నివసిస్తుంది. ముఖ్యంగా చెరువులు, నదులు, సరైన క్లోరినేషన్ లేని స్విమ్మింగ్ పూల్స్‌లో ఇది ఎక్కువగా ఉంటుంది.



## ప్రమాదకరస్థాయిలో మంజీరా
# ప్రవాహం

- 17 రోజులుగా మూసివేసి ఉన్న వనదుర్గా ఆలయం
- రాజగోపురంలో సరస్వతీ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు

**హైదరాబాద్,సెప్టెంబర్29,(నిజం చెప్పుతాం)**
మంజీరా నది ఉగ్రరూపం దాల్చడంతో ఏడుపాయల వనదుర్గా ఆలయానికి వెళ్లే మార్గాలన్నింటినీ అధికారులు మూసివేశారు. వరద ఉద్ధృతి తగ్గకపోవడంతో గత 17 రోజులుగా వనదుర్గా భవానీ ఆలయం మూసివేసి ఉంది. ఆలయ ప్రాంగణం ఎదుట మంజీరా నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది.



## నకిలీ మస్టర్లకు
# కేంద్రం చెక్

- ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట
- అక్టోబర్ 1 నుంచి కొత్త విధానం అమలు
- రోజుకు రెండుసార్లు ఫొటోతో హాజరు నమోదు

**అమరావతి,సెప్టెంబర్29,(నిజం చెప్పుతాం)**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అక్రమాలకు, నకిలీ మస్టర్లకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. అక్టోబర్ 1 నుంచి అమలులోకి రానున్న ఈ విధానం ప్రకారం, పనికి హాజరయ్యే ప్రతి కూలీకి ఈ-కేవైసీ తప్పనిసరి చేయడంతో పాటు, ముఖ ఆధారిత హాజరు (ఫేస్ అటెండెన్స్) నమోదు చేయనున్నారు.



## బయటపడ్డ సినిమా పైరసీ
# ముఠా బాగోతం

- సినిమా రిలీజ్ కాకముందే సర్వర్లను హ్యాక్
- రెండు రకాలుగా సినిమా పైరసీ
- టెలిగ్రామ్ ఛానెల్స్, టొరెంట్స్ తోనే సినిమాల పైరసీ

**హైదరాబాద్,సెప్టెంబర్29,(నిజం చెప్పుతాం)**
పైరసీ మూవీలు అప్ లోడ్ చేసి బెట్టింగ్, గేమింగ్ యాప్ ప్రకటనల ద్వారా ఆదాయం పొందుతున్నారని సీపీ సీవీ ఆనంద్మీడియా సమావేశంలో తెలిపారు. ఈ ముఠా పైరసీ వల్ల తెలుగు చిత్ర పరిశ్రమకు రూ. 3700 కోట్ల మేర నష్టం వాటిల్లిన ట్లు పేర్కొన్నారు. పైరసీ వల్ల నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. టెలిగ్రామ్ ఛానెల్స్, టొరెంట్స్ ద్వారా సినిమాల పైరసీ జరుగుతోందని వెల్లడించారు. కొత్తగా ఎంవో అనే విధానంలోనే పైరసీ జరుగుతోందన్నారు. థియేటర్ కు వెళ్లి కెమెరా ద్వారా రికార్డింగ్ చేసి పైరసీకి పాల్పడుతున్నారని సీపీ పేర్కొన్నారు.

## తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు
# మోగిన నగారా

### మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ.. తర్వాత మూడు దశల్లో సర్పంచ్ ఎన్నికలు

- అక్టోబర్ 9 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం
- - మొత్తం ఐదు దశల్లో పోలింగ్ నిర్వహణ




**హైదరాబాద్,సెప్టెంబర్29,(నిజం చెప్పుతాం)**
రాష్ట్రంలో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి తెరలేచింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఎన్నికల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎన్నికల కోడ్) తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ఆమె స్పష్టం చేశారు. మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

# పీవోకేలో ఆందోళనలు

- అవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో షట్టర్ డౌన్, వీల్ జామ్
- రాజకీయ, ఆర్థిక హక్కులు కోరుతూ ప్రజల ఆందోళన



పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంది. దశాబ్దాలుగా పాకిస్థాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ, ఆర్థిక అణచివేతను నిరసిస్తూ జనం పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చారు. సోమవారం నుంచి 'షట్టర్ డౌన్, వీల్ జామ్' పేరుతో నిరవధిక బంద్‌కు పిలుపునివ్వడంతో పీవోకే వ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.




## స్పీడ్ పోస్ట్ చార్జీల
# పెంపు

- అక్టోబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ చార్జీల పెంపు
- 13 ఏళ్ల తర్వాత పెరిగిన నిర్వహణ ఖర్చులతో రేట్ల సవరణ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్29,(నిజం చెప్పుతాం)**
దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ సేవలను వినియోగించే వారికి తపాలా శాఖ ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. స్పీడ్ పోస్ట్ చార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించగా, పెరిగిన కొత్త ధరలు అక్టోబర్ 1వ తేదీ (బుధవారం) నుంచి అమల్లోకి రానున్నాయి. అదే సమయంలో వినియోగదారులను ఆకట్టుకునేలా ఈ-కామర్స్ సంస్థల తరహాలో ఓటీపీ ఆధారిత డెలివరీ వంటి పలు ఆధునిక సేవలను కూడా ప్రవేశపెట్టింది.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ప్రజలు విసిగిపోయారు

- మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ
- కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు విమర్శలు
- ఎన్నికలను ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేశారని ఆరోపణ

**హైదరాబాద్,సెప్టెంబర్29,(నిజం చెప్పుతాం)**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో, ఈ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్‌తో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, ఈ ఎన్నికల ఫలితాలు దానికి నిదర్శనంగా నిలుస్తాయని ఆయన స్పష్టం చేశారు.



# తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు అందని బతుకమ్మ చీరలు

**- తుర్కపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు ఓర్సు బిక్షపతి**



తుర్కపల్లి, సెప్టెంబర్ 29(నిజం చెపుతాం) : తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులకు ఇప్పటివరకు అందని బతుకమ్మ చీరలు అని తుర్కపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు ఓర్సు బిక్షపతి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులు ఎదురుచూస్తున్నటువంటి బతుకమ్మ చీరలు ఈసారైన వచ్చేనా అని నిరాశ చెందుతున్నారు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ గత సంవత్సరం క్రితం కూడా బతుకమ్మ చీరలు అందగా నిరాశ చెందినారు అని అన్నారు.కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆడపడుచులకు ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మ పండుగకు ముందే పంపిణీ కార్యక్రమం జరిగేది అని అన్నారు ఆడపడుచులకు బతుకమ్మ పండుగ రంజాన్ పండగ మరియు క్రిస్టియన్స్ పండగ కు వారికి కానుకగా అందించడం జరిగిందని వారు సంతోషపడ్డారు ఇప్పటివరకు ఇంకా బతుకమ్మ చీరలు ఇవ్వడానికి వెనకాడుతున్న ప్రభుత్వం అని కొనియాడారు.మంగళవారం సద్దుల బతుకమ్మ అవడంతో ఇక చీరలు రావని నిరాశ చెందుతున్నారు అని అన్నారు.

# దసరా ఉత్సవాలకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆహ్వానం

**- ఈ ఎల్ వి ఫౌండేషన్ భాస్కర్**



గట్టుప్పల్,(నిజం చెపుతాం):గట్టుప్పల మండల కేంద్రంలో దసరా పండగ సందర్భంగా అక్టోబర్ 3 న గట్టుప్పల మండల కేంద్రంలో జరిగే దసరా ఉత్సవాలకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఆహ్వానించారు ఈ ఎల్ వి ఫౌండేషన్ భాస్కర్.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ దసరా పండుగ కనీవినీ ఎరుగని రీతిలో జరపడానికి,దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నామని,ఈ ఉత్సవాలకు అన్ని రకాలైనటువంటి ఏర్పాట్లను చేశామని,ఉత్సవాలకు పదివేల మంది ప్రజలతో నిర్వహించబోతున్నామనిఈ ఎల్ వి ఫౌండేషన్ భాస్కర్ తెలియజేశారు.కనుమరుగవుతున్న ఆనాటి సంస్కృతి,సంప్రదాయాలను మరల తీసుకొచ్చే కార్యక్రమమే దసరా ఉత్సవాలు అని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, తదితరులు,పాల్గొన్నారు.

# ప్రధాన రహదారి పక్కన మురుగు కాలువ..!



భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 29:(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన పోచంపల్లి – హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కన మురికి కాలువ,మురుగునీరు నిలిచిపోవడం వలన చుట్టుపక్కల ప్రాంతంలో దుర్వాసన తీవ్రంగా వస్తోంది. నిలిచిన మురుగు కారణంగా దోమలు, ఇతర కీటకాల సంఖ్య విపరీతంగా పెరిగి, స్థానికులకు డెంగ్యూ, మలేరియా వంటి ఆరోగ్య సమస్యల భయం పట్టుకుంది. మురికి కాలువ పక్కనే పచ్చదనం ఉన్నప్పటికీ, ఈ అపరిశుభ్రత కారణంగా వాతావరణం కలుషితమై ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. పైగా, కాలువ సరిగా కనపడకపోవడం వల్ల రోడ్డుపై వెళ్లే వాహనదారులు, పాదచారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.పట్టణ అభివృద్ధిపై అధికారులు దృష్టి సారించడం లేదని, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడం, పక్కా కాలువలు నిర్మించడం వంటి పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. వర్షాకాలం సమయం కాబట్టి, తరుణంలో ఈ మురికి కాలువ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రాంతంలో నెలకొన్న అపరిశుభ్రత, ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే దృష్టి సారించి, మురికి కాలువను శుభ్రం చేసి, శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు..

# ఆలేరులో ప్రేమ సేవా సదనం ఆధ్వర్యంలో బతుకమ్మ వాయనాల పంపిణీ

ఆలేరు సెప్టెంబర్ 29 (నిజం చెపుతాం) ప్రకృతిని ప్రేమించే,మనసును,నీటిని శుభ్రం చేసే ఆనందాల పండుగగా బతుకమ్మ పండుగను ఆలేరులో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సోమవారం ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆలేరులోని స్థానిక పెద్ద వాగు వద్ద మహిళలకు వాయనాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ యాలాద్రి లు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో మహిళలు భక్తి శ్రద్దలతో పూజించే పెద్ద పండుగ బతుకమ్మ బంతి,చేమంతి,గునుగు,తంగేడు తదితర పూలతో బతుకమ్మను సజీవంగా జరుపుకుంటారు.ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం సమాజంలో చక్కటి స్ఫూర్తిని కలిగిస్తుంది అని అభినందించారు.బండిరాజుల శంకర్,సంస్థ ఫౌండర్, ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావ్,డైరెక్టర్ మహమ్మద్ కుర్షీద్ పాషా,మాజీ సర్పంచ్ సందుల సురేష్,మాజీ కౌన్సిలర్ గుత్తా శమంతా రెడ్డి,జూలుకుంట్ల రాంగోపాల్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వాయనాలు పంపిణీ చేశారు.




# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఘనంగా ముగిసింది



ఆలేరు సెప్టెంబర్ 29 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు 50 మంది చిన్న గౌరాయపల్లిలో ఏడు రోజులపాటు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం నిర్వహించారు.శిబిరంలో స్వచ్ఛ భారత్,చెట్లు నాటడం,మురికికాలువలు శుభ్రం చేయడం,రహదారుల గుంతలు పూడ్చడం,మూఢనమ్మకాల నిర్మూలన,విద్య అవసరంపై అవగాహన కల్పించడం,ప్రభుత్వ పథకాలపై సర్వే నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ నరసింహ గౌడ్,మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల హాజరయ్యారు.విద్యార్థుల క్రమశిక్షణ,నిబద్ధతను అభినందించారు.కళాశాల ప్రిన్సిపల్ కమటం రమేష్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడమే గొప్ప ధర్మం అని పేర్కొన్నారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు,సర్టిఫికేట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు,గ్రామస్తులు,పంచాయతీ ప్రతినిధులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 29 (నిజం చెపుతాం)సోమవారం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరమంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సోమవారం షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని అందువల్ల తక్షణమే కోడ్ అమల్లోకి వచ్చినట్లు ప్రకటించారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి కొత్త ప్రాజెక్టులు, కొత్త మంజూరులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరపడానికి వీలు లేదని తెలిపారు.ప్రభుత్వం నుండి ప్రజాప్రతినిధులకు ఇస్తున్న ప్రభుత్వ వాహనాలు నిలిపివేయాల్సి ఉంటుందన్నారు. అధికారులు నాల్గవ తరగతి ఉద్యోగుల నుండి జిల్లా కలెక్టర్ వరకు పొరుగుసేవల సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ పరిధిలో మాత్రమే పనిచేస్తారని, ఎట్టి పరిస్థితుల్లో రాజకీయ నాయకులతో కలిసి పాల్గొనడం, పార్టీ ర్యాలీలో పాల్గొనడం, మరే ఇతర రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొంటే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కిందికి వస్తుందని, అలాంటి సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.కోడ్ అమల్లో వచ్చిన ప్రాంతాల్లో వెంటనే రాజకీయ ప్రచారాలు, పోస్టర్లు, ఫ్లెక్సీ లు, గోడ రాతలు తొలగించాలని ఆదేశించారు.నేడు నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని తెలియజేశారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొనగా, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# ఆలేరు పోస్టు ఆఫీస్ వద్ద పెన్షన్ కోసం వృద్ధుల అగచాట్లు

**-పోస్టాఫీసు ముందు పింఛన్ బుక్కులతో గంటల తరబడి నిరీక్షణ**






ఆలేరు సెప్టెంబర్ 29 (నిజం చెపుతాం) ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక పోస్టాఫీసు వద్ద పింఛన్ కోసం వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పింఛన్ బుక్కులు లైన్లో పెట్టి ఉదయం నుంచే గంటల తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది.ఎండలో,వర్షంలోనూ క్యూలో నిలబడి తమ వంతు కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.చాలామంది వృద్ధులు వయసు పైబడిన వారు,కర్రల సాయంతో నడుస్తూ పోస్టాఫీసు చేరుకుని కూర్చునే చోటు లేక నేలపైనే కూర్చుని తమ వంతు కోసం నిరీక్షిస్తున్నారు.కొందరు అలసటతో గోడలకే ఆనుకుని నిలబడుతున్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్ పథకం వృద్ధులు,దివ్యాంగులు,విధవలకు ఎంతో ఉపయుక్తంగా మారుతున్నా.పంపిణీ విధానంలో సౌకర్యాలు లేకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామస్తులు మాట్లాడుతూ వృద్ధులు ఇంతగా అగచాట్లు పడకుండా,పింఛన్‌ను ఇళ్ల వద్దకే వచ్చి అందించేలా లేదా నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేసే విధానం మరింత మెరుగుపరచాలి అని కోరుతున్నారు.

# ఆర్టీసీ బస్టాండ్లకు, డిపోలకు మహార్దశ

**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 29 (నిజం చెపుతాం)రాష్ట్రవ్యాప్తంగా బస్టాండ్లు, బస్ డిపోల పునరుద్ధరణ – ఆధునీకరణ, బలోపేతానికి రూ. 108 కోట్లు మంజూరు చేసిన తెలంగాణ సర్కార్,త్వరలోనే వనపర్తి డిపో, బస్టాండ్ తోపాటు పెబ్బేర్ బస్టాండ్ పునరుద్ధరణ పనులు ప్రారంభం. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్లు, బస్ డిపోల పునరుద్ధరణ, ఆధునీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 108 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఇందులో భాగంగా వనపర్తి బస్టాండు బస్ డిపో తో పాటు పెబ్బేరు బస్టాండ్ ఆధునీకరణ పునరుద్ధరణ.పేవ్ మెంట్స్ సిసి ఆవరణల ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని ఆయన అన్నారు.



# మదర్ డెయిరీ డైరెక్టర్ భాస్కర్‌ను అభినందించిన కేటీఆర్,హరీష్ రావు





రాజపేట,సెప్టెంబర్29 (నిజంచెపుతాం) మదర్ డెయిరీ డైరెక్టర్ గా విజయం సాధించిన సంధిలా భాస్కర్ గౌడ్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,డీసీసీబీ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ను,మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుని వారి నివాసంలో వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారి మెజార్టీతో విజయం సాధించిన భాస్కర్ గౌడ్ ని కేటీఆర్ అభినందించి,శాలువా తో సన్మానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పాడి రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని భాస్కర్ గౌడ్ సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్,మదర్ డెయిరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి,మాజీ ఎంపీపీ బాలమణి,గుంటి మధుసూదన్ రెడ్డి,యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ఏఎంసీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు,కొండ రాజు గౌడ్,బొంగొని ఉప్పలయ్య, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ జాబ్ పొందిన గోర్ల సుమశ్రీ కి సన్మానం..



**- ఎ.ఐ.ఎం.ఈ.ఎఫ్. జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ**

**- ఎం.ఈ.ఎఫ్. వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 29 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి డీఎస్పీ నియామక ఆర్డర్ పొందిన గోర్ల సుమశ్రీని సన్మానించేందుకు ఈ సభ ఘనంగా నిర్వహించబడింది.ఈ సభకు ఎం,ఈ,ఎఫ్, జిల్లా అధ్యక్షులు శ్రీ బొరెల్లి వెంకటయ్య అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా ఎ.ఐ.ఎం.ఈ.ఎఫ్. జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ గద్వాల కృష్ణ హాజరై,"సుమశ్రీ అచంచలమైన కృషి, పట్టుదల, కఠోర శ్రమతో పాటు తల్లిదండ్రులు (కీ.శే. శ్రీ కృష్ణయ్య,(కండక్టర్, ) సంతోషమ్మ,ఎ.ఎన్.ఎం. అందించిన సహకారంతో ఈ విజయాన్ని సాధించారు. ఆమె విజయం రాబోయే యువతకు మహోన్నతమైన ప్రేరణగా నిలుస్తుంది." అని పేర్కొన్నారు.హాజరైన ప్రముఖులుశ్రీ గోర్ల బాలరాం, శ్రీ గంధం గట్టయ్య, శ్రీ కేశపగ కేశవులు, శ్రీ చెన్నకేశవులు (ఎం.ఆర్.పి.ఎస్. జిల్లా అధ్యక్షులు), శ్రీ తగవుల శివిన్ కుమార్, గంధం బస్కర్, శ్రీ ఎస్. వెంకటస్వామి,డాక్టర్ రిషికేష్, శ్రీ బి.నరసింహ, శ్రీ జి.రాంబాబు, శుభోదయ, శ్రీఉషోదయ, శ్రీ కిరణ్మాయి,లీలమ్మ తదితరులు.



# రాజ్యసభ సభ్యుని కలిసిన ఎన్,ఎస్,యు,ఐ నాయకులు

**- వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులు శ్రీకాంత్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 29 (నిజం చెపుతాం)రాజ్య సభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ని కలసిన వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులు.ఈ కార్యక్రమం లో బి. శ్రీకాంత్,అవినాష్ ,గంధం సుకుమార్, సంగకర, దిలీప్,అనిల్,ఎంజీ నబీల్,సుకుమార్,శివ, నరేష్,శేఖర్,భాను,రాజు, శరత్,రాకేష్,పవన్,పాల్గొన్నారు .

# డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులైన గండ్ర నవీన్ రెడ్డి



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 29: భూపాలపల్లి జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులైన గండ్ర నవీన్ రెడ్డి సోమవారం ఉదయం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు జాయినింగ్ రిపోర్ట్ సమర్పించారు. విధుల్లో చేరిన నవీన్ రెడ్డిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందిస్తూ, ప్రజలకు సేవలందించే క్రమంలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం తండ్రి, తండ్రి బంధు మిత్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర కేడర్‌లో డిప్యూటీ కలెక్టర్‌గా నియామకం పొందడం అభినందనీయమని అన్నారు. విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని బాధ్యతలను సమర్థవంతంగా నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కోచింగ్ తీసుకున్న వివరాలను అడిగి తెసులుకున్నారు ఉద్యోగ సాధనలో ప్రోత్సాహించిన తల్లితండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

# సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 29:
జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా పండుగల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా, ఆడబిడ్డల ఆరాధన పండుగగా ప్రత్యేక



స్థానం సంపాదించుకున్నట్లు తెలిపారు. అలాగే దసరా పండుగ శక్తి ఆరాధనకు సంకేతమని, ఈ రెండు పండుగలు ప్రజలందరికీ ఆనందం, సౌఖ్యం, ఐకమత్యం కలిగించాలని ఆకాంక్షించారు. 9 రోజుల పాటు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆట, పాటలతో దిగ్విజయంగా జరుపుకున్నారని తెలిపారు.

# యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి

**- రేగొండలో మైసూరు బేకరీ ప్రారంభోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

జయశంకర్ భూపాలపల్లి /రేగొండ,(నిజం చెపుతాం) సెప్టెంబర్ 29 యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు.సోమవారం రేగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన మునుస్వామి కి చెందిన మైసూరు బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా బలపడాలని ఎమ్మెల్యే సూచించారు. యువత స్థానికంగా వ్యాపార కేంద్రాలను ఆరంభించి ప్రజాసేవ చేస్తూ, ఉపాధి పొందాలని సూచించారు. యువత స్వయం ఉపాధి అవకాశాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. తాము ఉపాధి పొందడంతో పాటు మరో పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.



నాణ్యమైన సేవలతో వినియోగదారుల మన్ననలను పొందాలన్నారు. భూపాలపల్లి, పరకాల పట్టణాలతో పాటు చుట్టుపక్కల ఉన్న కొత్తపల్లిగోరి, చిట్యాల, టేకుమట్ల మండల కేంద్రాలకు కేంద్ర బిందువుగా ఉన్న రేగొండ మండల కేంద్రం శరవేగంగా అన్ని వ్యాపారాలకు అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# శ్రీ సరస్వతి అమ్మవారి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారు..

బయ్యారం:సెప్టెంబర్.29.(నిజం చెపుతాం)శ్రీ దేవి నవరాత్రిల్లో ఎనిమిదవ రోజు బయ్యారం శ్రీ కోదండ రామాలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారు శ్రీ మహా పుస్తకరూప సరస్వతీ అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు.సోమవారం, ఆశ్వయుజ శుద్ధ సప్తమి, మూలా నక్షత్రం రోజు ఇక నవరాత్రుల్లో మూలా నక్షత్రం రోజున అమ్మవారిని శ్రీ సరస్వతి దేవి అలంకారంలో ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారికి నైవేద్యంగా ధద్యోజనం లేదా కొబ్బరి అన్నం, అటుకులు, బెల్లం వంటివి సమర్పించారు.శారద శరన్నవరాత్రులలో భాగంగా మూలా నక్షత్రం రోజున అమ్మవారు శ్రీ పుస్తకరూప సరస్వతీ దేవి అవతారంలో మాత దర్శనమివ్వడంతో భక్తులకు అభయ ప్రధానం చేస్తోంది.శారదా శరన్నవరాత్రి



మహోత్సవములలో శ్రీ సరస్వతీదేవి అలంకారములో దర్శనమిస్తారు. మూలా నక్షత్రం శ్రీ అమ్మవారి జన్మనక్షత్రం. మహాకాళి, మహాలక్ష్మీ, మహాసరస్వతిగా శక్తిస్వరూపాలతో దుష్ట సంహారం చేసిన శ్రీదుర్గాదేవికీ శరన్నవరాత్ర ఉత్సవాలలో మూలా నక్షత్రం రోజున వాగ్దేవతామూర్తి అయిన సరస్వతీ అవతారంలో కనిపించి భక్తులకు దర్శనమిస్తోంది. ఈ రోజు దర్శనం చేసుకున్న వారిని బుద్ధి,జ్ఞానాన్ని ప్రసాదిస్తోంది. సరస్వతీ దేవిని సేవించడం వలన విద్యార్థినీ విద్యార్థులకు అమ్మవారిని అనుగ్రహంవలన సర్వ విద్యలయందు విజయం పొందుతారని అర్చకులు సుదర్శన చార్యులు అన్నారు.ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు ప్రాప్తులు అయ్యారు.

# తొర్రూరు లోఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 30(నిజం చెపుతాం) బతుకమ్మ పండుగ అనేది తెలంగాణకు ప్రత్యేకమైన పండగ. ఇది ప్రకృతి ని, ముఖ్యంగా ఆడవారు ఆరాధించ పండుగ. ఈ పండుగ తొమ్మిది రోజులపాటు జరుగుతుంది. మహిళలు బతుకమ్మను తంగేడు పూలు మరియు ప్రకృతిలో ఉన్న అన్ని రకాల పువ్వులను అలంకరించి పసుపుతో గౌరమ్మను చేసి పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ జరుపుకుంటారు. చివరి రోజున సద్దుల బతుకమ్మ చేసి నీటిలో వదిలేస్తారు. ఇది తెలంగాణ సంస్కృతి. తొమ్మిది రోజుల్లో బతుకమ్మ పండుగలో రోజువారి బతుకమ్మలకు మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ. రెండవ రోజు అటుకుల బెల్లం బతుకమ్మ. మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ. నాలుగవ రోజు నానె బియ్యం బతుకమ్మ. ఐదవరోజు అట్ల బతుకమ్మ. ఆరవ రోజు అలిగిన బతుకమ్మ. ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ. 8వ రోజు వెన్న ముద్దలు బతుకమ్మ. 9వ రోజు సద్దుల బతుకమ్మ. అంటూ ప్రతిరోజు ప్రత్యేకమైన పేరుతో పాటు, ప్రత్యేకమైన నైవేద్యాన్ని సమర్పిస్తారు. తొర్రూరు మున్సిపాలిటీ



కేంద్రంలో ఈరోజు ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. మహిళలు ఆటపాటలతో బతుకమ్మను పెద్ద చెరువులో సాగనంపారు. ఈ కార్యక్రమంలో శ్రావణి, భూలక్ష్మి, శ్రీవాణి, సంధ్య, అంజలి,చంద్రకళ, నిర్మల, లక్ష్మీ, సుజాత, నాగమణి, రాణి, అనసూర్య , ధనలక్ష్మి, నీరజ, సుభద్ర, శోభ, అనసూర్య , సరిత,మహిళలు పాల్గొన్నారు.

# బతుకమ్మ దసరా పండుగకు ఎలక్ట్రికల్ దీపాలు అందజేసిన మండల యూత్ ఉపాధ్యక్షుడు సనుప సుదర్శన్

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 29 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామపంచాయతీలో బతుకమ్మ దసరా పండుగకు 50 ఎలక్ట్రికల్ దీపాలను గ్రామపంచాయతీ కారాబార్ సత్యనారాయణ గారికి అందజేయడం జరిగింది దామర వంచ గ్రామం పండుగ వాతావరణం లో బతుకమ్మ పండుగను విద్యుత్ కాంతులతో ఘనంగా జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో షేక్ యాకుబ్ పాషా బంగారు సుధాకర్ పబ్బోజు రాజు బంగారి మధుకర్ బాషిపాక శ్రావణ్ అల్లెం ప్రవీణ్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు




# అక్కల్చెడలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 29(నిజం న్యూస్)చెన్నారావుపేట మండలం అక్కల్చేడ్ గ్రామంలో తెలంగాణ సంప్రదాయ పండుగ సద్దుల బతుకమ్మను ఘనంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలలో చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మను గ్రామ మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.విభిన్న రకాల పూలతో సుందరంగా అలంకరించిన బతుకమ్మలను సాయంత్రం గ్రామ వీధులలో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బతుకమ్మ చుట్టూ గుమికూడి పాటలు పాడుతూ, తాళంతో చేతులు చరుస్తూ నృత్యాలు చేశారు. బతుకమ్మ పాటలతో అక్కల్చేడ్ గ్రామం అంతా మారుమ్రోగింది. తరువాత బతుకమ్మలను ఊరికి ఆనుకుని ఉన్న చెరువులో నిమజ్జనం చేసి పండుగను ఘనంగా ముగించారు. నిమజ్జన సమయంలో గ్రామ పెద్దలు, యువత, చిన్న పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను మరింత అందంగా తీర్చిదిద్దారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామం పూల వర్ణాలతో అలరారగా, ఆవరణమంతా పండుగ వాతావరణంలో కళకళలాడింది. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని, పూలతో ప్రకృతిని ఆరాధించే అద్భుత సంప్రదాయం అని పేర్కొన్నారు.గ్రామంలోని పెద్దలు, మహిళలు బతుకమ్మ పండుగను తరతరాలకు అందిస్తూ ఆచారసంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. చివరగా పల్లె ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి అందరికీ పండుగ వాతావరణాన్ని మరింత చక్కగా అనుభవింపజేశారు

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 29 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామపంచాయతీలో సద్దుల బతుకమ్మ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా ఆడపడుచులతో కలిసి సద్దుల బతుకమ్మను అందంగా పేర్చారు.గ్రామ పెద్ద మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మన సమాజంలో ఐక్యత, ఆనందాన్ని పెంపొందించే పండుగ" అని పేర్కొన్నారు. ప్రతి ఇంటా పూల సువాసనలతో ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ వేడుకలో స్థానిక మహిళలు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని, బతుకమ్మ పాటలతో కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.



# జెకె ట్రస్ట్ ద్వారా టీ షర్టులు పంపిణీ

నవాబు పేట సెప్టెంబర్ 29, (నిజం చెపుతాం) దసరా పండగ సందర్భంగా నవాబుపేట క్రికెట్ అసోసియేషన్ ప్రీమియర్ లీగ్ (ఎన్ పి ఎల్) నిర్వహించడం జరుగుతుంది. వారి కోరిక మేరకు జెకె కుటుంబ ట్రస్టు ద్వారా 6 టీములకు గాను 130 టీ షర్ట్స్ ని స్పాన్సర్ చేయడం జరిగింది అని జెకె ట్రస్ట్ చైర్మన్ వి నరసింహ చారి మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మండల ఏఎంసి చైర్మన్



# మెడికల్ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

**- ఆర్థికసాయం అందించిన తొర్రూరు ఏఎంసి చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి**



తొర్రూరు సెప్టెంబర్ 29(నిజం చెప్పుతాం)తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన అతియా తరన్నుమ్ నెట్ - యూజీ 2025లో 509 మార్కులు సాధించి వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో ప్రభుత్వ ఎంబిబిఎస్ సీటు సాధించింది.అలాగే ధర్మారపు లోకేష్ మంచిర్యాల గవర్నమెంట్ మెడికల్ కాలేజ్‌లో ఎంబిబిఎస్ ప్రభుత్వ సీటు దక్కించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి వీరిని కలసి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంబిబిఎస్ సీటు సాధించడం అంత తేలికకాదు. ఎన్నో కష్టాలు ఎదుర్కొని తల్లిదండ్రుల కలను నెరవేర్చిన ఈ విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారు. వీరి విజయాన్ని చూసి మరెందరో విద్యార్థులు ఉన్నత చదువులు కొనసాగించి మన ఊరికి మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నాను. ఏ పేద విద్యార్థి ఉన్నత విద్య కొనసాగించేందుకు అవకాశం వచ్చినా, మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ముందుండి సహాయం చేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, వివిధ కుల సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

వేలేరు సెప్టెంబర్ 29(నిజం న్యూస్ )హన్మకొండ వేలేరు మండలం జనగామ జిల్లా శాసనసభ్యులు డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో వేలేరు మండలానికి చెందిన ఇట్టబోయిన కుమార్ ముదిరాజ్ సీఎం రిలీఫ్ ఫండ్ (13,500)రూపాయలు విలువైన చెక్కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధవ రెడ్డి, వేలేరు గ్రామ కన్వీనర్ సూత్రపు సంపత్, మండల మైనారిటీ అధ్యక్షులు ఫరూక్, ఇట్ట బోయిన సంపత్, ముదిరాజ్ మత్స్య శాఖ చైర్మెన్ ఇట్ట బోయిన సంపత్ , కొయ్యడ అశోక్ ,కనకం కిరణ్ పాల్, గొండ సంబరాజు , సిగసరం రమేష్, జెట్టి



రాజు, కారం సుధాకర్ రెడ్డి, ఇట్ట బోయిన సంబరాజు తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన శాంతి కుమార్

జడ్చర్ల సెప్టెంబర్ 29, (నిజం చెపుతాం) ఆర్.ఎస్.ఎస్. స్వయంసేవకుడు మల్లికార్జున్ రెడ్డి కుటుంబంపై జరిగిన దాడి తీవ్రంగా ఖండించదగినది. ఈ ఘటన నేపథ్యంలో, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. శాంతికుమార్ సోమవారం మల్లికార్జున్ రెడ్డి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు, వారికి మనోధైర్యం నూరిపోశారు.ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ, "దేశానికి సేవచేసే స్వయంసేవకులపై ఇటువంటి దాడులు అత్యంత దుర్మార్గమైనవి. బాధిత కుటుంబానికి బీజేపీ పూర్తి మద్దతుగా నిలుస్తుంది. ఈ ఘటనకు బాధ్యత వహించే వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి హింసకు తావుండదు" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలుతీసుకోవాలన్నది బీజేపీ స్థిరమైన అభిప్రాయం. అని తెలియజేశారు



# నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగుండం సెప్టెంబర్ 29,(నిజం న్యూస్)భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారుసోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో.. వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం,భూ భారతి దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు,మీ సేవా దరఖాస్తులు,పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల అర్హత ఉన్న దరఖాస్తులను



పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.భూ భారతి పోర్టల్ ద్వారా..వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో..రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్ , తహసిల్దార్ లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన, నూతన గ్రూప్ 1 ఉద్యోగి

రామగుండం సెప్టెంబర్ 29,(నిజం న్యూస్) సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవల నియమితులైన గ్రూప్ 1ఉద్యోగి బనావత్ వనజ మర్యాదపూర్వకంగా కలిశారు.సెప్టెంబర్ 25 న, విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో మంచిర్యాల జిల్లా దండేపల్లి



మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బి.వనజకు 504.5 మార్కులు,38 వ ర్యాంక్ రావడంతో.. డిప్యూటీ కలెక్టర్ గా..ఎంపిక చేయబడి పెద్దపల్లి జిల్లాకు శిక్షణ కోసం కేటాయించడం జరిగింది. సెప్టెంబర్ 27 న, ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత సోమవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా విధులలో చేరారు.

# ఎం.పీ గడ్డం వంశీ కృషితో..రామగిరి ఖిల్లాకు రోప్‌వే ఆమోదం

రామగుండం సెప్టెంబర్ 29, (నిజం న్యూస్) రామగిరి ఖిల్లా పర్యాటకభివృద్ధి కోసం ఎంతోకాలంగా.. ఎదురుచూస్తున్న,రోప్‌వే ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించింది.ఈ ప్రాజెక్టు సాధనలో పలు స్థాయిల్లో నిరంతర కృషి చేసి, ప్రతిపాదనలు సమర్పించిన పెద్దపల్లి ఎంపీ శ్రీ వంశీ గడ్డం ప్రధాన పాత్ర పోషించారు.రూ.2.46 కోట్లు వ్యయంతో..2.1కిలోమీటర్ల పొడవైన రోప్‌వే నిర్మాణం చేపడతారు.దీని ద్వారా కోట పాదాల నుండి కొండపై భాగానికి భక్తులు, పర్యాటకులు సులభంగా, సురక్షితంగా చేరుకోగలరు. అదనంగా,రామగిరి పరిసరాల్లో పర్యాటక అభివృద్ధికి మరో రూ.2.5 కోట్లు కేటాయించబడ్డాయి.ఈ సందర్భంగా..ఎంపీ వంశీ



గడ్డం మాట్లాడుతూ...ఇది చాలా కాలంగా సాగుతున్న పోరాటం. రామగిరి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరిస్తూ మౌలిక సదుపాయాల అవసరాన్ని పదేపదే ప్రతిపాదించాను. ఇప్పుడు ఆ కృషి ఫలించింది.రోప్‌వే వల్ల భక్తులు,పర్యాటకులకు సౌలభ్యం కలుగుతుంది. అదనంగా స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు,చిన్న వ్యాపారాలకు ఆదాయం వస్తుంది.రామగిరి అభివృద్ధి దిశగా ఇది ఒక కొత్త అధ్యాయం.అని అన్నారు.ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే రామగిరి ఖిల్లా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటమే కాకుండా,ప్రముఖ పర్యాటక కేంద్రంగా.. వెలుగొందనుంది.

# గ్రూప్-1 లో విజయం సాధించి డీఎస్పీగా నియామకం పొందిన వల్లెపు మౌనికకు వడ్డెర సంఘం ఘన సన్మానం

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 29(నిజం న్యూస్)గ్రూప్ వన్ పరీక్షలో విజయం సాధించి డీఎస్పీ ఉ ద్యోగం సంపాదించిన వల్లెపు మౌనిక గారిని వడ్డెర సంఘం తరఫున ఘనంగా సన్మానించారు.వడ్డెర కులంలో పుట్టి, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కష్టపడి చదివి డీఎస్పీగా నియామక పత్రం పొందిన మౌనిక గారి విజయాన్ని స్మరించుకుంటూ నర్సంపేట నియోజకవర్గ




వడ్డెర సంఘం ఆమె ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు ఓర్సు రాజేందర్, గౌరవాధ్యక్షులు సంపంగి సాలయ్య, రాపోలు రాములు, అలాగే ఆలకుంట మురళి, ఆలకుంట కరుణాకర్, ఓర్సు నాగరాజు, ఓర్సు కుమారస్వామి, బొంత కిషన్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ కేసులు ఎత్తివేయాలి

**- భరత్ చందర్ రెడ్డి,పెరుగు కుమార్,, సామ పాపయ్య డిమాండ్**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 29(నిజం న్యూస్)బయ్యారం ఉక్కు పరిశ్రమ భూపోరాట కేసులో కౌర్టు కు హాజరైన కాంగ్రెస్,సిపిఐ, న్యూ డెమోక్రసి నాయకులు బయ్యారం లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, భూపోరాట కేసులో భాగంగా నేడు కోర్టుకు నేతలు హాజరై నారుఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, సిపిఐ ఎంల్ న్యూ డెమోక్రసీ నాయకుడు సామ పాపయ్య లు మాట్లాడుతూ బయ్యారం లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని అన్నారు, భూపోరాటం చేసి ఉంటున్న పేదలకు ఇంటి పట్టాలు ఐచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ ముఖ్యమంత్రి రెడ్డి అక్రమ




కేసులు ఎత్తి వేయాలన్నారు, కోర్టుకు హాజరైన వారిలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, కాంగ్రెస్ నాయకుడు నాయక్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మేక వీరన్న కేదాసు రమేష్ రాములు నాయక్ పోచారం కృష్ణ హాజరైనారు.

# స్వచ్ఛ తాహీ సేవా కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు



రామగుండం సెప్టెంబర్ 29 (నిజం న్యూస్) స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా.. సోమవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్ స్టాండ్ ప్రక్కన ఉన్న, నైట్ షెల్టర్ ముందు శానిటేషన్ డ్రైవ్ చేపట్టారు.పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేసి బ్లీచి%శీ%గ్ చల్లారు.నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి,సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్,ఎకో వారియర్స్ ప్రతినిధి కరుణాకర్,మెప్మా సి ఓ ప్రియదర్శిని, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్,తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల రిజర్వేషన్లలో లంబాడీలకు తీరని అన్యాయం జరిగింది

**- యల్ ఎచ్ పి యస్ నాయకులు తేజవత్ వాసునాయక్**

నర్సంపేట మండలం 29సెప్టెంబర్ 2025(నిజం చెపుతాం న్యూస్ ):లంబాడీలు రాజకీయంగా విద్యా ఉద్యోగ వైద్య పరంగా ఎదగాలంటే రిజర్వేషన్లు చాలా అవసరం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ ప్రక్రియ జరగలేదు అందువలన గ్రామపంచాయతీలలో తండా పంచాయతీలలో ఎంపీటీసీ జెడ్పిటిసి లలో ఘోరమైన అవమానం జరిగింది జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలి తప్ప రొటేషన్ పద్ధతిలో చేయడం వలన మాకు అన్యాయం జరిగింది భారత రాజ్యాంగంలో ఐదు ఆరు షెడ్యూల్లో క్లియర్ గా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించాడు దాని ప్రకారం రాజకీయాలలో రిజర్వేషన్ ప్రక్రియ గిరిజనులకు విరుద్ధంగా కనపడతా ఉంది అందుకని ఈ రాష్ట్రంలో ఏ ఎన్నికల్లో నిర్వహించిన జనాభా ప్రాతిపదికన మాత్రమే నిర్వహించాలని ఎలక్షన్ కమిషన్ డిమాండ్ చేస్తున్నారు. ఈసారి గిరిజనులు



లంబాడీలు అనుకున్న ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అమలు కాకపోవడం రాజకీయంగా బలమైన దెబ్బ తగిలిందని భావిస్తున్నారు అందుకే స్థానిక సంస్థల ఎన్నికలలో లంబాడి రాజకీయ ఆశాభహులు అన్ని స్థానాలలో పోటీ చేయాలని రాజకీయంగా ముందుకు పోవాలని ధైర్యంగా ఎన్నికలలో పాల్గొనాలని లంబడి సమాజానికి పిలుపునిస్తున్నాం

# పోలేపల్లి సెజ్‌లో ఏఎల్‌పి (ఏరోప్లేక్స్) ఇండస్ట్రీ ఘనంగా ప్రారంభం

జడ్చర్ల సెప్టెంబర్ 29, (నిజం చెపుతాం)పంజాబ్ మాజీ డిప్యూటీ సీఎం సుఖ్జిందర్ సింగ్ రంధావాతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిపరిశ్రమల ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే పిలుపుప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థుల విద్యా సదుపాయాల కోసం ఇండస్ట్రీలు సి ఎస్ ఆర్ కార్యక్రమాల ద్వారా చేయూత ఇవ్వాలని సూచనకార్యక్రమంలో ఎమ్మెల్యేలు వీరపల్లి శంకర్, జి. మధుసూదన్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పోలేపల్లి సెజ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ ఎల్ పి (ఏరోప్లేక్స్) ఇండస్ట్రీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పంజాబ్ మాజీ ఉపముఖ్యమంత్రి సుఖ్జిందర్ సింగ్ రంధావాతో కలిసి శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వీరపల్లి శంకర్ , జి. మధుసూదన్ రెడ్డి , స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం పరిశ్రమల పరంగా అభివృద్ధి చెందడానికి ఇలాంటి కంపెనీలు స్థాపన కావడం ఎంతో



ఆనందకరమని అన్నారు.ఈ పరిశ్రమల ద్వారా స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.విద్య ఒక ప్రాధాన్యమైన అంశమని, నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్యావసరాలు కల్పించడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.సి ఎస్ ఆర్ కార్యకలాపాల ద్వారా పరిశ్రమలు స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనిస్తూ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహకరించాలన్నారు.

# ఘనంగా ప్రపంచ హృదయ దినోత్సవం

కాకినాడ, సెప్టెంబర్ 29 (నిజం ప్రతినిధి):
స్థానిక సూర్య గ్లోబల్ ఆసుపత్రిలో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా డా ఆదినారాయణ చే ప్రజలకు బి.పి , ఇ సీ జీ వంటి
గుండె ఆరోగ్య పరీక్షలు చేశారు.
కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని జరుపుకుంటారని,
గుండె జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లను ప్రోత్సహించడం (సరైన ఆహారం, శారీరక శ్రమ, ధూమపానం మానేయడం, ఒత్తిడి తగ్గించడం), క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు చేయించుకోవడం వంటి వాటిపై దృష్టి పెట్టడానికి ఈ రోజు సహాయపడుతుందని,
ఈ సంవత్సరం హృదయ
దినోత్సవం యొక్క థీమ్ "ఒక లయను కూడా కోల్పోవద్దు" అని,ఇది గుండె ఆరోగ్యంపై నిరంతర అప్రమత్తత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందని తెలిపారు.
హృదయ సంబంధ వ్యాధుల వైద్య నిపుణులు
డా.ఆదినారాయణ మాట్లాడుతూ
"గుండె ఆరోగ్యంపై శ్రద్ధ వహించడానికి మరియు గుండె జబ్బుల




ప్రమాదాన్ని తగ్గించుకోవడానికి అనుసరించగల కొన్ని ముఖ్యమైన చిట్కాలు ,
ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం,
పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు (ఓట్స్, బ్రౌన్ రైస్ వంటివి), బీన్స్, కాయకూరలు, మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు (బాదం, వాల్‌నట్స్, ఆలివ్ నూనె) తీసుకోవడం,
ఉప్పు (సోడియం), చక్కెర, ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు (ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్) పరిమితం చేయడం,రాత్రి 7-8 గంటల నాణ్యమైన నిద్ర గుండె ఆరోగ్యానికి చాలా ముఖ్యమని,నిద్రలేమి రక్తపోటును పెంచుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డా శ్రీ వల్లి,
మణి, కాకినాడ ఐడిఎ సభ్యులు,గ్లోబల్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ సమస్యలపై కలెక్టర్ కు వినతి

కాకినాడ, సెప్టెంబర్ 29 (నిజం ప్రతినిధి): స్థానిక కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సీనియర్ సిటిజన్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ షాన్ మోహన్ కు సీనియర్ సిటిజన్స్ సంఘ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణ, రక్షణ చట్టం 2007 ననుసరించి ప్రతి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయాల్సి ఉందని అన్నారు. అదేవిధంగా డే కేర్ సెంటర్లు కూడా నెలకొల్పాల్సి ఉందన్నారు. డివిజనల్ ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పులపై ప్రతివాదులు న్యాయస్థానాలను ఆశ్రయించడంతో చాలా జాప్యం జరిగి సీనియర్ సిటిజన్స్ కు సత్వర న్యాయం లభించడం లేదన్నారు. టిటిడి దేవస్థానం సీనియర్ సిటిజన్స్ కు త్వరిత దర్శనం సౌకర్యం కల్పించిన విధంగా రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ప్రత్యేక దర్శన వేళలు ఏర్పాటు చేయాల్సి ఉంది ఉందన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సీనియర్ సిటిజన్స్ కు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయడం తో పాటు సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి ,హక్కుల రక్షణకు



కమిషన్ను నియమించాల్సి ఉందన్నారు. ఈ విషయాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సంఘ ప్రతినిధులు కలెక్టర్ ను కోరారు. సంఘ ప్రధాన కార్యదర్శి అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ అక్టోబర్ 1న జరుగనున్న ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమాన్ని తమ సారధ్యంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. సంఘ ప్రతినిధులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు తదితరులు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మెగా డీఎస్సీలో సత్తా చాటిన అశోక్ కుమార్

తూర్పుగోదావరి జిల్లా (రంగంపేట %ఎ%చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 29..నిజం చెపుతాం న్యూస్....రంగంపేట మండలం దొడ్డిగుంటకు చెందిన వారా ఏసేపురాజు కుమారుడు వారా అశోక్ కుమార్ మెగా డీఎస్సీ -2025 లో ప్రతిభ చాటి ప్రభుత్వ కొలువు సాధించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో అశోక్ కుమార్ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఎంపికవటం పట్ల దొడ్డిగుంట గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్



మాట్లాడుతూ.... చిన్ననాటి నుండి ఉపాధ్యాయుడు కావాలనే లక్ష్యంతో ఉండేవాడినని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం వల్ల తనలాంటి నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా సేవలందజేసే గొప్ప అవకాశం దక్కిందన్నారు.అంకితభావంతో తన విధులు నిర్వహించి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడానికి పాటుపడతానని అశోక్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అశోక్ కుమార్ ను గ్రామ పెద్దలు, ప్రజలు, స్నేహితులు, సన్నిహితులు అభినందించారు.

# ప్రముఖ సాహితీ వేత్త మల్లాది రుక్మిణీ మృతి

మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.ప్రముఖ సాహితీ వేత్త,సంగీత కళాకారిణి మల్లాది రుక్మిణీ సూరి శాస్త్రి ఇకలేరు.మచిలీపట్నంకు చెందిన గొప్ప సంగీత కళాకారిణి మల్లాది రుక్మిణీ హైదరాబాద్ లో ఆదివారం రాత్రి కాలం చేశారు.బందరు వాసిగా కొన్ని దశాబ్దాల క్రితం సాహితీ రంగానికి,సంగీత రంగానికి విశేష సేవలు అందించారు.అంతే కాకుండా నిరుపేదలకు విద్యా దానంకూడా చేశారు.పర్ణశాలలో పాఠశాలను నిర్మించి ఎందరికో నిరుపేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునే అవకాశం కల్పించారు.అలాగే పట్టణంలో ఆనాడు పేరుపొందిన వైద్యులు



డాక్టర్ స్వర్ణాంబ,డాక్టర్ కప్పా వెంకట శాస్త్రి,డాక్టర్ అశ్వినీ కుమార్ ల సహకారంతో వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి,పేదలకు ఉచిత వైద్యం అందించారు.ఎందరికో ఆదర్శంగా నిలిచారు.అంతే కాకుండా ప్రముఖ సినీ రచయిత మల్లాది రామకృష్ణ శాస్త్రి ద్వితీయ కోడలు కావటం విశేషం.ఆమె భౌతిక కాయాన్ని సోమవారం పంజాగుట్ట శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేయనున్నారు.కాగా మల్లాది రుక్మిణీ మృతిపట్ల పట్టణానికి చెందిన పలువురు సంగీత కళాకారులు,సాహితీ వేత్తలు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి..

**- జిల్లా కలెక్టర్ షాన్ మోహన్**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు )సెప్టెంబర్ 29:- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, ట్రైనీ కలెక్టర్ మానీషా, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసు, సీపీవో పీ త్రినాథ్, డీపీవో రవికుమార్, జీజీహెచ్ ఎస్డీసీ ఎన్ శ్రీధర్లతో కలిసి హాజరై కాకినాడ నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం -365 అర్జీలు అందాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను %వీవవనిశీయిఎ.ఖజా.స్త్రశీజ.అఅ% (మీకోసం.ఏపీ.జీవోవి.ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరికరేవులలో విశేషంగా సరస్వతీ పూజలు

తూర్పుగోదావరి జిల్లా(బిక్కవోలు)చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో..సెప్టెంబర్ 29..నిజం చెపుతాం న్యూస్..బిక్కవోలు మండలంఆరికరేవుల గ్రామంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా సోమవారం మూలా నక్షత్రం పురస్కరించుకుని అమ్మవారు సరస్వతిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అధిక సంఖ్యలో విద్యార్థులు అమ్మవారిని దర్శించుకుని వేద పండితుల ఆధ్వర్యంలో సరస్వతీ పూజలు నిర్వహించారు. దసరా కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం దసరా మహోత్సవాల గ్రామంలో ఘనంగా



నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సరస్వతి కటాక్షం విద్యార్థులకు కలగాలని, అదేవిధంగా దుర్గామాత ఆశీస్సులతో గ్రామ సీమలు సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# జిల్లాలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు

కాకినాడ, సెప్టెంబర్ 29 (నిజం ప్రతినిధి): జిల్లాలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమాలుపూర్తిస్థాయిలో నిర్వహించాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా ,డివిజన్ స్థాయి అధికారులతో సూపర్ జీఎస్టీ,సూపర్ సేవింగ్స్ 2.%ా% కింద ప్రజలకు కలిగే లబ్ది పై అవగాహన కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ జిల్లా, నియోజకవర్గ, మండల, వార్డ్ సచివాలయ స్థాయిలో జీఎస్టీ కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలకు విస్తృత అవగాహన కలిగించాలని సూచించారు.ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో జీఎస్టీ పై హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు అక్టోబర్, 19 వరకు జిల్లాలో "సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్" పేరుతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జీఎస్టీ



2.%ా% కింద ప్రజలకు కలిగే లబ్దిపై పూర్తి అవగాహన కార్యక్రమాలు జిల్లా లో 4 వారాల పాటు నిర్వహించాలని జీఎస్టీ అధికారులతో కలిసి మిగిలిన శాఖ అధికారులు ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు నిత్యం వినియోగించే నిత్యావసర సరుకులపై ఏ మేరకు జీఎస్టీ తగ్గింపుతో ఏ మేరకు లబ్ది కలుగుతుందోనని ప్రతి ఇంటింటికి వెళ్లి తెలియజేయాలన్నారు. నాలుగు వారాల పాటు ప్రతి వారం ఒక థీమ్ తీసుకుని ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.ఏ దుకాణ దారుడు అయినా గతంలో ఉన్న జీఎస్టీ రేట్లు, ప్రస్తుతం జీఎస్టీ రేట్లు ప్రకారంగా వస్తువుల ధరలు పట్టికలు ఏర్పాటు చేయకపోయినట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో , జీఎస్టీ కార్యాలయంలో , డివిజన్ కార్యాలయాల్లో , మండల కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లకు తెలియజేయాలని ఆమె సూచించారు. జీఎస్టీ ప్రయోజనాలు ప్రజలు పొందేదుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ట్రైనీ కలెక్టర్ మనీషా , జీజీహెచ్ %డ% ఆర్ఎంసి ప్రత్యేక పరిపాలన అధికారి శ్రీధర్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, సీపీవో పి త్రినాథ్, డీపీవో రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి సర్కార్ అరాచకాలు, దౌర్జన్యాలను దీటుగా ఎదుర్కొందాం

**- జీకే వీధి అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, ఎంపీపీ బోయిన కుమారి డిమాండ.**

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా సెప్టెంబర్ 29వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షులు, పాడేరు శాసన సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు సూచనలు మేరకు, మండల కేంద్రం లో జీకే వీధి మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో రాష్ట్రం లో అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలకు అండగా "డిజిటల్ బుక్ ఆవిష్కరణ "కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్,ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ, కార్యకర్తలు ఎవరు కూటమి నాయకుల బెదిరింపులకు భయపడవద్దని, కూటమి నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలు పై ప్రతీ ఒక్క కార్యకర్త, నాయకులు చట్ట భద్దంగా దీటుగా ఎదుర్కొందాం , అధైర్య పడవద్దని వారు పేర్కొన్నారు.2029 లో జగనన్న రెండో సారి ముఖ్య మంత్రి అవ్వగానే ఈరోజు మన వైసీపీ కార్యకర్తలు మీద అక్రమ కేసులు కావచ్చు, దాడులు, దౌర్జన్యం కావచ్చు, వీటి అన్నిటి మీద సమగ్ర దర్యాప్తు జరిపి, దోసులు పై చర్యలు



తీసుకోవడం జరుగుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో జీకే వీధి సర్పంచ్ కొర్ర సుభద్ర,లక్కవరపేట ఎంపీటీసీ మొట్టడం సత్య నారాయణ,జీకే వీధి ఉప సర్పంచ్ కొర్ర రాంబాబు, జీకే వీధి మండల వైస్ ప్రెసిడెంట్ వంతల అరుణ్ కుమార్, జీకే వీధి మండల యువజన అధ్యక్షులు కొర్ర బాబి, జీకే వీధి ఎస్ టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, జీకే వీధి మండల కార్యదర్శి పాతూను లక్ష్మణ్, మండల కార్యవర్గ సభ్యులు లువ్వాబు సతీష్, జీకే వీధి సూపర్ ఎంపీటీ బోయిన వెంకట్, జీకే వీధి సూపర్ సర్పంచ్ కొర్ర కృపా,పెద వలస పంచాయతీ పార్టీ అధ్యక్షులు కంకిపాటి శ్రీ రాములు,పార్టీ సీనియర్ నాయకులు శంకర్రావు,,తదితరులు పాల్గొన్నారు.

# సిగినాపల్లి రంగురాళ్ల కొండపై163 సెక్షన్ అమల్లో మండల తాసిల్దార్ హెచ్ అన్నజి రావు హెచ్చరిక.

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా సెప్టెంబర్ 29 తాసిల్దార్ ఆదేశాల మేరకు దామనపల్లి ,రింతాద, సంకాడ సచివాలయల పరిధి గ్రామాల్లో దొడ్డికొండ ,శీముల బంధ ,సంకాడ, అసరద, రింతాద, సిగినాపల్లి, గండెంపల్లి,నల్లబెల్లి, సంకాడ కొత్తూరు, కదుగులు ,పులుసు



మామిడి ,గుర్రాలగొంది, గ్రామాల ప్రజలు కొండ పైకి ఎవరు వెళ్లకుండా, సిగినాపల్లి కొండపై రంగు రాళ్ల క్వారీతవ్వుట నిషేధించడం జరిగిందని, అలాగే163 సెక్షన్ అమల్లో ఉన్నందున క్వారీ చుట్టుపక్కల ఎవరు ఉండరాదని తెలియజేయాలని మండల తాసిల్దార్ హెచ్ అన్నాజీ రావు వీఆర్వోలకు ఆదేశాలు జారీ చేశారు.

# రైతు సేవ కేంద్రంలో యూరియా పంపిణీ

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా సెప్టెంబర్ 29 , అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దేవరపల్లి గ్రామంలో సర్పంచ్ సిరి బాల బుజ్జిబాబు చేతుల మీదగా రైతు సేవ కేంద్రం నందు సోమవారం యూరియా పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు తెలియజేశారు ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి పూర్వం మన రైతులు ప్రకృతి వ్యవసాయం చేసి పంటలు పండించారు ఆరోగ్యకరమైన ఆహారంతిని సుమారు వందేళ్ల ఆరోగ్యంగా జీవించారు ఆ రోజుల్లో ఎటువంటి రోగాలు లేవు ఈరోజుల్లో యూరియా డిఏపీ ఎక్కువ వాడటం వల్ల బిపి షుగర్ క్యాన్సర్ వంటి రోగాలతో ఎంతోమంది అనారోగ్యానికి గురవుతున్నారు అందుకు రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేసి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో



కూటమి నాయకులు లకే రామారావు సిరి బాల గణేష్ సీనియర్ నాయకులు గడుతూరి బాలయ్య పడాల్ మాజీ సర్పంచ్ గడుతూరి బాబూరావు పెస మాజీ అధ్యక్షులు ఇంగువ రామారావు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బిక్కవోలు మండలంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమం

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి, సెప్టెంబర్ 29 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలంలోని అన్ని గ్రామాల్లో సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ కార్యక్రమం విశేషంగా నిర్వహించబడింది. జీఎస్టీ తగ్గుదల వల్ల వివిధ రంగాల్లో ప్రజలకు కలిగే ప్రయోజనాలను తెలియజేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని ఎంపీడీవో వి.శ్రీనివాస్ తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామాల్లో సమావేశాలు, డోర్ టు డోర్ క్యాంపెయిన్లు నిర్వహించి ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. బిక్కవోలు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో బిక్కవోలు ఎంపీడీవో జి శ్రీనివాస్, పరిపాలనాధికారి వి ఎన్ ప్రసాద్ , డిప్యూటీ ఎంపీడీవో ఎం జాన్ మిల్టన్ , సచివాలయ సిబ్బంది, ఏపీఎం, వివోఏలు పాల్గొన్నారు.ప్రజలకు కరపత్రాల పంపిణీతో పాటు ప్రత్యక్షంగా



వివరించడం ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు

# రాష్ట్రవ్యాప్తంగా పి హెచ్ సి వైద్యుల సమ్మె - సేవలు నిలిపివేత

– బిక్కవోలు, కొంకుదురు పీ హెచ్ సిలలో

ఎమర్జెన్సీ కేసులకు మాత్రం సేవలందిస్తున్న వైద్యులు

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 29తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం :- ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్స్ అసోసియేషన్ (ఏపీపీ హెచ్ సి డి ఏ ) పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పీహెచ్ సి వైద్యులు 26వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు దిగారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోవడంతో, వైద్యులు కీలక ఆరోగ్య సేవలను నిలిపివేయనున్నట్లు ప్రకటించారు. ఈ సమ్మెలో భాగంగా

26న ఆన్లైన్ రిపోర్టింగ్ సేవలు బంద్

27న స్వచ్ఛనారి కార్యక్రమం 104 సంచార చికిత్స సేవలు బంద్

28న అధికారిక వాట్సప్ గ్రూప్ బహిష్కరణ

29న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపి సేవలు బంద్

30న జిల్లా కేంద్రాల్లో కార్యక్రమాలు

అక్టోబర్ 1న జిల్లా కేంద్రాల్లో నిరసన %�d% ర్యాలీ ప్రదర్శనలు

అక్టోబర్ 3 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వైద్యాధికారులు రాష్ట్ర నడిబొడ్డు విజయవాడలో నిరసన,నాయకుల నిర్వధిక నిరాహార దీక్షలు ఉంటాయని తెలిపారు.డాక్టర్ల తమ డిమాండ్లు

జీవో 99 ద్వారా కోత విధించిన ఇన్ సర్వీస్ పీజీ కోట పునరుద్ధరణ, సమయ నిర్ధారతమైన ప్రమోషన్స్,104 సంచార చికిత్స అలవెన్స్, నోషనల్ ఇన్క్రిమెంట్ అని తెలిపారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తమ పీ హెచ్ సి పరిధిలో గల ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ,ప్రజల ఆరోగ్య భద్రతకు నష్టమే కలిగించాలన్న ఉద్దేశ్యం తమకులేదని స్పష్టం చేశారు, ఎమర్జెన్సీ కేసులకు మాత్రం సేవలు అందిస్తున్నామని తెలిపారు.అయితే తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు వేరే మార్గం లేక సమ్మెకు దిగుతున్నామని, ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నందుకు దయచేసి క్షమించాలని,ప్రజాసేవలో ఉన్న వైద్యుల భవిష్యత్తు కోసం ప్రజల అండదండలు కావాలని కోరారు

# రాష్ట్రంలో వివిధ క్రీడా అకాడమీలను త్వరలో పునర్ ప్రారంభం

కాకినాడ, సెప్టెంబర్ 29 (నిజం ప్రతినిధి):

రాష్ట్రంలో వివిధ క్రీడా అకాడమీలను త్వరలో పునర్ ప్రారంభించేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చర్యలు చేపట్టిందని సంస్థ బోర్డు మెంబర్, అకాడమీస్ కమిటీ సభ్యులు ఎ.రమణారావు తెలియజేశారు.

రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ సభ్యులు ఎ.రమణారావు, పేరం రవీంద్రనాద్, కె.జగదీశ్వరి, పిబివిఎస్ఎన్ రాజు లతో ఏర్పాటైన శాప్ అకాడమీస్ కమీటీ సోమవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా ప్రాధికార సంస్థ క్రీడా ప్రాంగణాన్ని సందర్శించి క్రీడా అకాడమీ ల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న వసతులు, అదనంగా కావలసిన సౌకర్యాలను అధ్యయనం చేసింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు డిఎస్ఏ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి తమ పర్యటన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఎ.రమణారావు మాట్లాడుతూ కోవిడ్ సంక్షోభం, నిధుల కొరత కారణంగా రాష్ట్రంలో క్రీడా అకాడమీలు 2019లో మూతపడ్డాయని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి అనుసరిస్తున్న విధానాల కనుగుణంగా క్రీడా అకాడమీలను తిరిగి పునరుద్దరించేందుకు శాప్ చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా విశాఖపట్నం, కాకినాడ, నెల్లూరు, తిరుపతి డిఎస్ఏ లలో ఈ అకాడమీలను పునర్ ప్రారంభించేందుకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులను, ఇంకా కావలసిన సౌకర్యాలను అధ్యయనం చేసి, ఏపి క్రీడల అకాడమీలను ఏక్కడ ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉంటుందనే అంశాలపై తమ కమిటీ శాప్ కు నివేదిక సమర్పించనుందని తెలిపారు. అలాగే వివిధ క్రీడలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మెరుగైన క్రీడా శిక్షణ కల్పించేందు 100 మంది కోచ్ ల నియామకానికి శాప్ రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కొరకు కోరిందన్నారు.



నెలరోజుల్లోపు క్రీడా అకాడమీలు పునర్ ప్రారంభించేందుకు శాప్ చర్యలు తీసుకుంటోందని, 14 నుండి 16 రకాల క్రీడల అంశాలు ఈ అకాడమీల పరిధిలో ఉంటాయన్నారు. సుమారు 150 మంది క్రీడాకారులకు శిక్షణ కల్పించేందుకు అనువుగా ఇండోర్, అవుట్ డోర్ క్రీడా వేదికలు, హాస్టళ్లు, కిచన్లు, డైనింగ్ హాళ్లు వంటి అవసరమైన అన్ని వసతులు ఈ అకాడమీలలో కల్పించడం జరుగుతుందన్నారు. కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో దాదాపు అన్ని క్రీడల శిక్షణకు తగిన వసతులు ఉన్నాయని, డార్మిటరీ నిర్మాణం పూర్తి చేయాల్సిన అవసరం, కోచ్ ల నియాయకం వంటి అంశాలను తమ పరిశీలనలో గుర్తించామని, వీటిపై శాప్ కు అకాడమీస్ కమిటీ నివేదిక సమర్పిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్ఏ సిబ్బంది వేతనాల కుదింపు, పెండింగ్ బకాయిల చెల్లింపు సమస్యలపై వినతి పత్రం కమిటీకి సమర్పించగా, శాప్ కు తెలియజేస్తామని, అలాగే పే అండ్ ప్లే విధానాన్ని రద్దు చేసి పేద క్రీడాకారులకు శిక్షణావసతులు అందుబాటులోకి తెస్తామని కమిటీ సభ్యులు రవీంద్రనాథ్, జగదీశ్వరీ, బుచ్చిరాజు తెలియజేశారు. ఈ సమావేశంలో డిఎస్డిఏ శ్రీనివాసరావు, డిఎస్ఏ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యూపీహెచ్సి కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలి






### - సిఐటియు
### - పనిగంటల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్

కాకినాడ, సెప్టెంబర్ 29 (నిజం ప్రతినిధి):స్థానిక కాకినాడ,కచేరిపేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఉద్యోగుల సమావేశం కచేరిపేట నందు సిఐటియు కార్యాలయంలో కెపి నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు దువ్వ శేషాబాబ్జి, చెక్కల రాజ్ కుమార్, కెవివి సత్యనారాయణ మాట్లాడుతూ,10 గంటల పెంపు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రద్దుచేయాలని డిమాండ్ చేశారు. పదుల సంవత్సరాలుగా పనిచేస్తున్న యూపీహెచ్సి ఉద్యోగాలందరిని రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు పిహెచ్సి ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలని కోరారు. 12వ పీఆర్సీని తక్షణం ప్రభుత్వం ప్రకటించాలని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ స్కెల్ ప్రకారం వేతనాలు అమలు కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పోరాడతామన్నారు. యూపీహెచ్సి ఉద్యోగుల సమస్యల పరిష్కారంకోరకు జిల్లా, రాష్ట్ర అధికారులను కలిసి వినతిపత్రం అందిస్తామని, ప్రభుత్వం, అధికారులు స్పందించకపోతే పోరాటాలకు ఉద్యోగులు సిద్ధపడలాని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా దువ్వ శేషాబాబ్జి, జిల్లా అధ్యక్షులుగా కెపి.నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వివి సత్యన్నారాయణ, కోశాధికారిగా డి.రాజారావు, సహ కోశాధికారిగా సిహెచ్.ఎస్.ఆర్.ఎస్.నాయుడు, వర్కింగ్ ఉమెన్ అధ్యక్షురాలిగా బి.సౌజన్యలక్ష్మీ, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎం.సతీష్ కుమార్, నలుగురు ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా, 10 మంది ఉపాధ్యక్షులుగా, 10 మంది సహాయ కార్యదర్సులుగా, 12మంది కమిటీ సభ్యులుగా మొత్తంగా 36 మందితో కాకినాడ జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది.

# ది ఫేస్ ఆఫ్ ది ఫేస్ లెస్''

సోమాజిగూడ, సెప్టెంబర్ 29 (నిజం చెప్తాం): ప్రేమ, త్యాగం, క్షమ వంటి మానవ విలువలను ఆవిష్కరించే "ది ఫేస్ ఆఫ్ ది ఫేస్ లెస్" సినిమాను కులమతాలకతీతంగా అన్ని వర్గాలవారు ఆదరించాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, దివ్యవాణి సోషల్ కమ్యూనికేషన్స్ సిఇఒ డా. ఐ. లౌర్దురాజ్ ఎస్ జె కోరారు. 2024లో ఈ సినిమా ఆస్కార్ అవార్డుకు అర్హత పొందిందని, ఇప్పటికే అంతర్జాతీయస్థాయిలో 123 అవార్డులు గెలుచుకొన్నదని తెలిపారు. నవంబర్ 7న తెలుగు రాష్ట్రాల్లోని 50 థియేటర్లలో "ది ఫేస్ ఆఫ్ ది ఫేస్ లెస్ సినిమాను విడుదల చేయనున్నట్టు తెలిపారు. సోమవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో దివ్యవాణి సోషల్ కమ్యూనికేషన్స్ ప్రోగ్రాం డైరెక్టర్ ఎఫ్ఆర్.అనకర్ల ప్రశాంత్, సినిమా డిస్ట్రిబ్యూటర్ క్రిష్ణ మోహన్లతో కలిసి వారు సినిమాకు సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మధ్య ప్రదేశ్ లోని ఇండోర్ పరిధి గ్రామస్థులు 'క్వీన్ ఆఫ్ ఇండోర్' అని పిలువబడే సామాజిక కార్యకర్త సిస్టర్ రాణి మారియా నిజజీవిత కథ ఆధారంగా ఈ సినిమాను రూపొందించారన్నారు. గిరిజనులు, బడుగు, బలహీనవర్గాల హక్కుల



కోసం సిస్టర్ రాణి చేసిన త్యాగపూరిత పోరాటం ఈ సినిమాలో ప్రతిబింబిస్తున్నదని వివరించారు. ముందుగా, హిందీలో రూపొందించిన ఈ చిత్రాన్ని మలయాళం, ఇప్పుడు తెలుగు, తమిళంలో డబ్బింగ్ చేశారని తెలిపారు. దివ్యవాణి ఫోషల్ కమ్యూనికేషన్స్ సమర్పణలో రూపొందించిన ఈ చిత్రానికి డా.షైనన్ పి.ఔషెప్ దర్శకత్వం వహించగా, డా.సంద్ర రణ డి సౌజ నిర్మాతగా వ్యవహరించారని వివరించారు. ప్రేమ, క్షమాపణకు అర్థం అనేది ఈ సినిమాలో చక్కగా చూపించారని తెలిపారు.

# బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్)రాష్ట్ర అధ్యక్షులుగా బోరెల్లి సురేష్




సోమాజిగూడ, సెప్టెంబర్ 29 (నిజం చెప్తాం): బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ (%దీూఖీ%)రాష్ట్ర అధ్యక్షులుగా బోరెల్లి సురేష్ గారిని నియమించిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి గారు, బిఎస్ఎఫ్ 19వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన కార్యక్రమం లో బోరెల్లి సురేష్ గారిని బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా బోరెల్లి సురేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో విద్యార్థి సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తున్న తమను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన బిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ బలోపేతానికి అదేవిధంగా విద్యార్థి సమస్యల పైన మహనీయుల ఆశయ సాధనకై అవిశ్రాంతంగా పనిచేస్తానని అన్నారు. బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ సభ్యులుగా పనిచేసిన నాకు ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులుగా రాష్ట్ర కన్వీనర్ గా మరియు ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షులుగా అవకాశమిచ్చిన విద్యార్థి సంఘానికి, సంఘ వ్యవస్థాపకులు పిడమర్తి రవి గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పుడు బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం పట్ల చాలా ఆనందంగా ఉందని మహనీయుల ఆశయాలను ఆలోచనలను ముందుకు తీసుకు వెళ్తానని అన్నారు. త్వరలో నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేస్తానని అన్నారు.




# నవరాత్రి వేడుకలు- అమ్మవారి సేవలో అనిల్ కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పాపి రెడ్డి కాలనీ, హఫీజ్ పేట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను సందర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. పూజ అనంతరం భక్తులు అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మన అందరిపై అమ్మవారి కృపా కటాక్షాలు కురిపించాలని అనిలికుమార్ యాదవ్ అమ్మవారిని కోరుకున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,



భక్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ శ్రేణులను అరెస్ట్ చేసిన గచ్చిబౌలి పోలీసులు.- మారబోయిన రవి యాదవ్.

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – రెండో దశ మెట్రో రద్దు చేయడమే కాకుండా శిలాఫలకాన్ని కూడా ధ్వంసం చేసి మయం చేసినందుకు నిరసనగా రెండో దశ మెట్రో శిలా ఫలకం ఏర్పాటు చేసిన మాదాపూర్ లోని మైండ్ స్పేస్ వద్ద బిఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకొని నిరసన తెలిపారు. శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో నిరసన తెలుపగా మారబోయిన రవి యాదవ్ ను, మరియు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులను అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్, మాదాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతు దీని ద్వారా అనేక ప్రాంతాలకు మెట్రో ద్వారా ప్రయాణం సులభంగా మారుతుందని ఆశ పడ్డామనీ,. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాలెడ్జి సిటీ నుండి ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ మీదుగా కోకాపేట్ నీయోపోలీస్ వరకు మాత్రమే ప్రత్తిపాదించడం విడ్డురం అన్నారు..అదే ఎయిర్ పోర్ట్ కు సౌకర్యం కల్పించాలని నిరసన తెలియజేస్తూన్నామనీ, మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాత రూట్ లోనే మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించేలా చేస్తామన్నారు.". ఈ ప్రభుత్వం చేస్తున్న ఆకృత్యాలకు అవగాహనరాయిత్య చర్యలకు





విరుద్ధంగా బిఆర్ఎస్ శ్రేణులు కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో శిలాఫలకం ఏర్పాటు చేసిన స్థలంలోనే నిరసన కార్యక్రమం చేపట్టింది. కార్తీక్ రెడ్డి నిరసన స్థలానికి చేరకముందే బిఆర్ఎస్ కొమరిశెట్టి సాయిబాబా మరియు మరబోయిన రవి యాదవ్ ఇతర నాయకులను కార్యకర్తలను అరెస్ట్ చేయడం జరిగింది. ప్రభుత్వానికి మంచి జరిగే పనిలో ప్రభుత్వంతో పోరాడి ఎన్ని అరెస్టులకి అయినా బెదిరేది లేదు వెనక అడుగు వేసేది లేదని మారబోయిన రవి యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమం లో శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మట్టితో చేసిన అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది.

– బొంతు శ్రీదేవి

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని యూసఫ్ గూడా డివిజన్ వెంకటగిరి స్రవంతి నగర్ లో వీరసవర్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టితో చేసిన దుర్గామాత మండపం లో పూజ కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ నగర మాజీ మేయర్ సతీమణి మరియు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కమిటీ సభ్యులు శ్రీదేవి ని శాలువాతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ మట్టితో చేసిన




అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని కమిటీ సభ్యులను అభినందించడం జరిగింది.

# కొమిరిశెట్టి సాయిబాబాను అరెస్ట్ చేసిన గచ్చిబౌలి పోలీసులు

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈరోజు అనగా 29/09/2025 న రెండో దశ మెట్రో రద్దు చేసినందుకు నిరసనగా రెండో దశ మెట్రో శిలా ఫలకం వద్ద భారీగా బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అందుకు గాను సాయిబాబాని అరెస్ట్ చేసిన పోలీస్ డిపార్ట్మెంట్. అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ "మా మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నో ఆశలతో ఐటీ కారిడర్ నుండి మా ప్రాంతం ద్వారా శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు సౌకర్యాన్ని కల్పించారు దీని ద్వారా అనేక ప్రాంతాలకు మా ప్రాంతానికి మెట్రో ద్వారా ప్రయాణం సులభంగా మారుతుంది అని ఆశ పడ్డాము. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాలెడ్జి సిటీ నుండి ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ మీదుగా కోకాపేట్ నీయోపోలీస్ వరకు మాత్రమే ప్రత్తిపాదించడం విడ్డురం.అదే ఎయిర్పోర్ట్ కు సౌకర్యం కల్పించాలని నిరసన తెలియజేస్తూన్నాము. మళ్ళీ వచ్చేది మా బిఆర్ఎస్ ప్రభుత్వమే మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాత రూట్ లోనే మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించేలా చేస్తాం. " ఈ కార్యక్రమం లో శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.





# ప్రకృతితో మానవ అనుబంధాన్ని గుర్తుచేసే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ.

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భీమని విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ.. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని గుర్తుచేసే వినూత్నమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైన అంశాలన్నింటినీ పాట రూపంలో ఆలపించే అద్భుత ఘట్టం బతుకమ్మ సొంతమని అన్నారు. ఈ పండుగ ఎలా మొదలైందో చెప్పడానికి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ బతుకమ్మ అంటే తెలంగాణ అస్తిత్వం అనడంలో మాత్రం అతిశయోక్తి లేదని అన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మహిళలకు నిర్వాహకురాలు భీమని విజయలక్ష్మి పసుపు కుంకుమలతో పాటు చీరలను వాయినంగా అందజేశారు. తన ఆహ్వానాన్ని మన్నించి పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ నాయకురాళ్లు రాధ మూర్తి, పద్మ, రేణుక, గాయత్రి, మహేశ్వరి, కాంచన కృష్ణ, వినీత సింగ్, స్నిగ్ధ తో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# నూతనంగా శ్రీ విజయ కృష్ణ దీపావళి బాణాసంచా దుకాణం ప్రారంభోత్సవం

కోదాడ,సెప్టెంబర్ 29 ( నిజం చెపుతాం) నూతనంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ విజయ కృష్ణ దీపావళి బాణాసంచా షాపును హుజూర్నగర్ రోడ్ ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేసినటువంటి షాపు ను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నటువంటి డాక్టర్ జాస్తి సుబ్బారావు, టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కొండల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, వీరారెడ్డి, నజీర్, శివ, ఇర్ఫాన్, ఉపేందర్ తదితరులు షాప్ యజమాన్యం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ముస్సిపాలిటీ ఆధ్వర్యంలోస్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 29 నిజం చెపుతాం న్యూస్ మన హుజూర్నగర్ నందు గల 20 వ వార్డు నందు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను ,పిచ్చి మొక్కలు తొలగించి, డ్రైనేజీ పూడిక తీసి శుభ్రం చేసి అట్టి గార్బేజ్ ని డంపింగ్ యార్డ్ కు తరలించుట జరిగినది, ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజశేఖర్ సానిటరీ జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయంలో దసరా మహోత్సవాలు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 29 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ టీచర్స్ కాలనీలోని వేచేసి ఉన్న శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో దసరామహోత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తూ మూలా నక్షత్రం కావున సరస్వతి దేవిగా భక్తులకి దర్శనమిచ్చిన అమ్మవారు అమ్మవారి వ ం ా ల వి ం ా ట ి క ి పంచామృతములతో అభిషేకం చేసిన పవన్ అయ్యవారు శిష్యుడు అఖిల్ అయ్యవారు ఆధ్వర్యంలో అమ్మవారు రజిత కవచముతో వెలిగిపోతూ భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు అభిషేకము





కుంకుమ పూజ చండీ హెూమం సాయంత్రం వేళ ప్రతిరోజు పల్లకి సేవ నిర్వహిస్తున్న పురోహితులు తీర్థ ప్రసాదాల వినియోగం ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ చైర్మన్ సోమ లక్ష్మమ్మ సరస్వతి కమిటీ సభ్యులు మరియు టీచర్స్ కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి టీచర్స్ కాలనీ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పట్టుదలతో చదివి 22 ఏళ్లకే డిఎస్పీగా పోలీసు కొలువు సాదించిన దాసరి రాహుల్

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల, సెప్టెంబర్ 29 / నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల పట్టణ%శీ% లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న దాసరి శ్రీనివాస్ సరిత కుమారుడు దాసరి రాహుల్ పట్టుదలతో చదివి 22 సంవత్సరాలకే 220/471 మార్కుల ర్యాంకుతో గ్రూప్ వన్ లో డీఎస్పీగా కొలువు సాధించాడు, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి నియమాక పత్రం అందుకున్నాడు గరిడేపల్లి మండలం కట్ట వారి గూడెం చెందిన ఓ విద్యా కుసుమం వికసించింది. చిన్న వయసులోనే పెద్ద కొలువు సాధించి ప్రతిభను చాటాడు. కట్ట వారి గూడెం కి చెందిన దాసరి రాహుల్ ఏకంగా తొలి ప్రయత్నం లోనే డిఎస్పీగా ఉద్యోగం సాధించి ఔరా అనిపించాడు. రాహుల్ తల్లిదండ్రులు అయినాదాసరి శ్రీనివాస్, సరితఇరువురుప్రభుత్వఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. రాహు ల్ నిజాం కాలేజీలో డిగ్రీ చదువుతూనే మధ్యాహ్నం సివిల్స్ కి ప్రిపేర్ అవటం జరిగింది 2023లో డిగ్రీ పూర్తి చేసుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2024 లోవిడుదల చేసిన అనుబంధ గ్రూప్ వన్ నోటిఫికేషన్ ద్వారా గ్రూప్ వన్ కి అప్లై చేసి దాన్ని సాధించాలని లక్ష్యంతో కేవలం తక్కువ సమయంలోనే కష్టపడి తన లక్ష్యాన్ని సాధించటం జరిగింది ఈ లక్ష్యసాధనలో 471 మార్కులతో రాష్ట్రస్థాయిలో 220 ర్యాంకుతో డిఎస్పీ ఉద్యోగం సాధించాడు. రాహుల్ తాతగారు, అమ్మమ్మ నేరేడుచర్ల పట్టణానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు మాజీ సర్పంచుల అయినా చింత మల్ల సైదులు కోటేశ్వరమ్మ ప్రోత్సాహంతో, తల్లిదండ్రు లు మరియు మేనమామ, మేనత్త చింతమల్ల రాంబాబు ప్రీతి, పిన్ని బాబాయిలు అందరూ ప్రభుత్వ ఉద్యోగస్తులు కావడంతో వారి మార్గదర్శకత్వంలో రాహుల్ డీఎస్పీగా ఉద్యోగం సాధించటం తో రాహుల్ నాయనమ్మ దాసరి సైదమ్మ స్నేహితులు, బంధువులు రాహుల్ తల్లిదండ్రులను హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.



# ఘనంగా శివాలయంలో శ్రీ దేవి నవరాత్రులు.

**- 8వ రోజు సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు.**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 29/ నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల పట్టణంలో శివాలయంలోఘనంగా శ్రీదేవి నవరాత్రులు 8వ రోజు సందర్భంగా సోమవారం శివాలయంలో శ్రీ సరస్వతి దేవిగా దర్శనం ఇచ్చిన అమ్మవారు శివాలయంలో సోమవారం ఉదయం సరస్వతి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది . శివాలయం పూజారి ఉగ్ర దండి శివప్రసాద్ శర్మ శాస్త్రి ఆధ్వర్యంలో సరస్వతి పూజా కార్యక్రమం విద్యార్థులు చే సరస్వతి పూజ చేసుకొని విద్యార్థులందరికీ చదువులు బాగా రావాలని సరస్వతి దేవిని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని వేడుకున్నా విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో శివాలయం ధర్మకర్త రాచకొండ రామకోటేశ్వర



దంపతులు ఆధ్వర్యంలో భక్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు దేవాలయకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు విద్యార్థులకు తీర్థప్రసాదాలు అందించారు.

# కోతుల బీభత్సం... సొంత ఖర్చులతో పట్టిస్తున్న వైనం

నాగారం సెప్టెంబర్29. నిజం చెపుతాం గ్రామాల్లో కోతుల పీడ భరించలేని స్థాయికి చేరింది. పంటలు నాశనం చేస్తూ, ఇంటి ఆవరణంలోకి దూసుకెళ్లి ఆహార పదార్థాలు ఎత్తుకుపోతూ కోతుల వేధింపులతో ప్రజలు విసిగిపోయారు. తమ ఖర్చులతో కోతులను పట్టించే పనిలో పడ్డారు. నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో మల్లన్న గుడి కాలనీవాసులు తమ జేబులోంచే డబ్బులు వెచ్చించి ప్రత్యేక బృందాలను రప్పించి కోతులను పట్టిస్తున్నారు. కానీ ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమేనని, ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు రైతులు కోరుతున్నారు



# రిటైర్డ్ పెన్షనర్స్ భవనంలో సామూహిక జన్మదిన సన్మాన కార్యక్రమం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 29 / నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల పెన్షనర్స్ బిల్డింగ్ లో సోమవారం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగాలకు సామూహిక జన్మదిన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రహీతులు ప్రభుత్వ ఉద్యోగస్తులు రిటైర్డ్ గుడిపాటి సుభాష్ చంద్రబోస్, వల్లభనేని కోటేశ్వరరావు, జిన్నా రెడ్డి వీరారెడ్డి, జిలకర రామస్వామి లకు సామూహిక జన్మదిన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డిఎల ను వెంటనే విడుదల చేయాలని పిఆర్సి అమలు చేయాలి పెన్షనర్లకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ వెంటనే అందించాలని వారు డిమాండ్ చేశారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు జిలకర రామస్వామి కూతురు జిలకర ప్రణవి కి హైదరాబాద్ఉస్మానియా మెడికల్ కాలేజీలో మెడికల్ సీట్ సాధించినందుకు రిటైర్డ్ పెన్షనర్ల తరపున జిలకర ప్రణవినిఘనంగా సన్మానం చేశారు. ఈ



కార్యక్రమంలో పోతుగంటి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి,బండి బుద్ధారెడ్డి, కోశాధికారి బొడ్డుపల్లి సుందరయ్య, బుచ్చిరెడ్డి కృష్ణయ్య జై సుందర్ రావు, దేవా బిక్షం, లక్ష్మీకాంతం, మంగళగిరి లింగమ్మ, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడెంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రతి ఒక్క మహిళకు బంతిపూలు పంపిణీ

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 29 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం మర్రిగూడ గ్రామంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి బంతిపూలు బహుమతి చేయటం జరిగినది ఈ బంతిపూలు దాత. ఎండి ముజీబ్ పంపిణీ చేయడం జరిగినది మా గ్రామంలో ఎంతో ఉత్సాహంగా అంగ రంగ గత ఎనిమిది రోజులు నుండి ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్న మహిళలను చూసి చాలా సంతోషం నేను కూడా ఆ ఉత్సాహంలో పాల్గొనాలని ఆలోచనతో ఈరోజు మన మహిళలందరికీ బంతిపూలు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ



శ్రేణులు సోషల్ మీడియా తోట భిక్షం మరియు కార్యకర్తలు ప్రజలు అత్యధికంగా పాల్గొన్నారు

# వేపల సింగారం గ్రామంలో మిట్టి గూడెంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 29 నిజం చెపుతాం న్యూస్ (రూరల్)

హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో మిట్టిగూడెం మండల ప్రాథమిక పాఠశాల యందు తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి లావణ్య మరియు పంచాయతీ కార్యదర్శి గిరిజా కుమారి స్వాతి హాస్పిటల్ డాక్టర్ శేఖర్ బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొని తిలకించడం జరిగినది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాట్లాడుతూ మహిళలు సద్దల బతుకమ్మను రంగు రంగు పూలతో అందంగా తయారు చేసుకుని వచ్చిన మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపినారు తెలంగాణ సాంస్కృతికి సాంప్రదాయానికి ప్రతిక బతుకమ్మ పండుగ అంటేనే మహిళ శక్తి ఇక్కడున్న మహిళలంతా ఎంతో ఉత్సాహంగా వైభవంగా నిర్వహించుకోవడం జరుగుతున్నది పూలకు ప్రకృతికి మనిషికి మధ్య ఉన్న సంబంధమే బతుకమ్మ పండగ ప్రపంచంలో ఏ దేశంలో ఏ రాష్ట్రంలో ఎక్కడ బతుకమ్మ పండగ లేదు మన రాష్ట్రంలో బతుకు అమ్మ అంటే బతుకమ్మని బతుకుని నిచ్చేటి అమ్మ అంటే బతుకమ్మ పండగ తంగేడు పూలను కోసే సంప్రదాయం మన తెలంగాణ రాష్ట్రంలోనే ఉంది అందుకే ఎంగిలిపు బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు మహిళలు సాంప్రదాయంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం జరుగుతుంది ఎప్పుడు మన తాతల కాలం నుండి ఉన్న బతుకమ్మను గత టీఆర్ఎస్ ప్రభుత్వం వెలుగులోకి తీసుకొచ్చింది ఎక్కడో సమైక్య రాష్ట్రంలో మన సంస్కృతి పోయింది మన భాష యాస పోయింది మన తెలంగాణ రాష్ట్రంలోనే ఏర్పడక ముందే బతుకమ్మ పండుగను అందరిని సమన్వయం చేసి ఆనాడు తెలంగాణ ఉద్యమంలో మహిళలందరినీ ఏకం చేసి బతుకమ్మను ఏర్పాటు చేయడం జరిగినది గతంలో బతుకమ్మ పండుగ ఉంది అంటే బ్రహ్మాండంగా పండక్కి చీరలు ఇచ్చేది అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శులు కు పూల కొరకు ఎంతోకొంత అమౌంట్ పంపించేది అవన్నీ పోయినాయి సమైక్య పాలన రోజులు గుర్తుకు వస్తున్నాయి కాబట్టి అర్థం చేసుకోవాలి గత ఐదు సంవత్సరాల నుండి ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది బతుకమ్మ పండుగను చేయాలంటే ఎంతో ఎంతో ప్రయాస పడాలి



ఎందుకంటే ప్రజలందరినీ సమన్వయం చేసుకొని అందరు సహకారంతో ఈ పండుగను నిర్వహించుకోవడం జరుగుతుంది అలాగే మాజీ సర్పంచ్ శిరీష కొండారెడ్డి ఇదే స్కూల్లో పేద విద్యార్థులు ఎంతో దూరం నుండి వస్తున్నారు అని వారికి 15 సైకిళ్లు కూడా ఇవ్వడం జరిగింది అలాగే కరోనా టైములో నిరుపేదలకు భోజనాలు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది ఈ మధ్యనే సింగారం ఆర్. సి ఎం స్కూల్ నందు లక్ష రూపాయలతో పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం జరిగింది వేసవికాలంలో వాటర్ కి ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం సొంతంగా ట్యాంకర్ తయారు చేసి కొని అడిగిన ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్నంతవరకు వాటర్ అందించడం జరిగినది ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి తన సంపాదించిన దాంట్లో ఎంతో కొంత ఖర్చు పెట్టడం చాలా అరుదు అలాంటి వాళ్ళలో అన్నెం శిరీష కొండారెడ్డి అని చెప్పుకోవాలి రాజకీయంమే కాకుండా సమాజ సేవ చేయడంలో కూడా ముందుంటారు అలాంటి వ్యక్తికి మీ ఊరు ప్రజలందరి సహకారం ఉంటే ఇంకా మునుముందు ఇంకా సేవ చేయాలని అనిపిస్తుంది కావున మీరందరూ సహకారంతోటే ఈ బతుకమ్మ ఉత్సవాలు ఎంతో ఉత్సవంగా నడిపిస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో లావణ్య పంచాయతీ సెక్రెటరీ గిరిజ కుమారి స్వాతి హాస్పిటల్ డాక్టర్ శేఖర్ మాజీ మండల ఉపాధ్యక్షులు రెక్కల శంబి రెడ్డి మాజీ సర్పంచ్ శిరీష కొండారెడ్డి సారెడ్డి భాస్కర్ రెడ్డి సామల హరిలీల బ్రహ్మారెడ్డి కుందూరు పెద్ద కోటిరెడ్డి చడపంగు వెంకటేశ్వర్లు సారెడ్డి భూపాల్ రెడ్డి గజ్జల గోవింద్ రెడ్డి గోపిరెడ్డి బ్రహ్మారెడ్డి మోహన్ రెడ్డి రేగళ్ల శ్రీనివాస్ వెంకటాచారి దొండపాటి భిక్షమరెడ్డి కదుల శ్రీనివాస్ రెడ్డి నాగిరెడ్డి జ్యోజిరెడ్డి కర్ణ వెంకటరెడ్డి పెద్దారపు చిన్న శంకర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యానగర్ రామాలయం దగ్గర సద్దల బతుకమ్మ సంబరాలు.

**రామాలయం కమిటీ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల సెప్టెంబర్ 29/ నిజం చెపుతాం న్యూస్: పట్టణంలోని విద్యానగర్ రామాలయం దగ్గర ఘనంగా సద్దల బతుకమ్మ సంబరాలు రామాలయం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు విద్యానగర్ మహిళలు రంగురంగుల బతుకమ్మలు, తీరు ఒక రకం పూలతో బతుకమ్మలు పేర్చి తెచ్చారు. మహిళలు బతుకమ్మ పాటలతో వృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు మహిళలు పిల్లలు పెద్దలు బతకమని చెప్పట్లతో ఆడారు ఈ కార్యక్రమంలో విద్యానగర్ రామాలయం కమిటీ చైర్మన్ దొండపాటి సంజీవరెడ్డి, గౌరవ అధ్యక్షురాలు పోరెడ్డి



సామ్రాజ్యం ఉపాధ్యక్షుడు చిలక రాజు దుర్గాప్రసాద్, కమిటీ మెంబర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అక్టోబర్ 4న ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

**- మండల ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య ప్రకటన**

పాలక వీడు సెప్టెంబర్ 29 నిజం చెపుతాం న్యూస్ పాలకీడు మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ కమిటీ వారికి తెలియజేయునది 4 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు పాలకీడు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక నిర్వహించడం జరుగుతున్నదని ఎమ్మార్పీఎస్ పాలకీడు మండల ఇన్చార్జి ఇంజమూరు మల్లయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి శ్రీ బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ గారు ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారు కావున అందరూ సమయపాలన పాటించి పాలకీడు మండల కేంద్రముకు ప్రాథమిక పాఠశాల నందు హాజరు కాగలరని ఇంజమూరి మల్లయ్య కోరారు

# బోనకల్ మండల రెవెన్యూ సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన ఉమ్మినేని కృష్ణ

– సానుకూలంగా స్పందించిన అనుదీప్ దురిశెట్టి

బోనకల్ :సెప్టెంబర్ 29 నిజం చెపుతాం మండలంలో నెలకొన్న పలు రెవెన్యూ సంబంధిత సమస్యలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు ఉమ్మినేని కృష్ణ శుక్రవారం కలిసి వినతిపత్రం ద్వారా వివరించారు. మండల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కలెక్టర్ శ్రద్ధ చూపారు. వెంటనే స్పందించిన ఆయన... సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరిత పరిష్కారానికి భరోసాప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను ప్రాధాన్యంగా పరిశీలించి



పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉమ్మినేని కృష్ణ కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

**- మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు 10 లక్షల ప్రమాద బీమా..**

**- జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇల్లు, ఇళ్ల స్థలాలు కేటాయింపుపై దశల వారి పోరాటానికి సిద్ధం..**

**- సీనియర్ జర్నలిస్ట్ ఐలూరి నర్సిరెడ్డి నివాసంలో జరిగిన ప్రెస్ క్లబ్ సన్నాహాక సమావేశం**

**- మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జీవీ, అరుణ్**



మధిర సెప్టెంబర్ 29 నిజం చెపుతాం మధిర నియోజకవర్గ కేంద్రంలో గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి నేటికి ఎలాంటి సహకారం గాని భరోసా గాని లేని పరిస్థితి ఉన్న దశలో మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకొని ప్రెస్ క్లబ్ సభ్యులకు ఎన్నారై సహకారంతో 10 లక్షల ప్రమాద బీమా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అదేవిధంగా జర్నలిస్టు సంక్షేమానికి మధిర ప్రెస్ క్లబ్ కృషి చేస్తుందని ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జి.వి, అరుణ్ పేర్కొన్నారు. సోమవారం మధిర మున్సిపాలిటీలోని భరత్ విద్యానికేతన్ రోడ్లో సీనియర్ జర్నలిస్టు ఐలూరి నర్సిరెడ్డి నివాసంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి, అరుణ్ మాట్లాడుతూ జర్నలిస్టు సంక్షేమానికి మధిర ప్రెస్ క్లబ్ కట్టుబడి పని చేస్తుందని జర్నలిస్టుల ప్రధాన సమస్యలైనా ఇల్లు ఇళ్ల స్థలాలు సాధనే లక్ష్యంగా దశల వారి ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇల్లు, ఇల్లు స్థలాలు ప్రభుత్వం కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తామని జర్నలిస్టులు ఐక్యంగా కలిసి ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశంలో మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు వంగూరు గోపి, లిక్కి రవీందర్ ప్రచార కార్యదర్శి అర్జున్ ఉప కోశాధికారి శ్రీధర్ సహాయ కార్యదర్శిలు చల్ల నరసింహారెడ్డి,వాసు, సుధీర్, బాణాల రామకృష్ణ, చారు గుండ్ల నరసింహమూర్తి, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు ఆదూరి విజయ్, మోహన్ రావు, వేల్పుల పవన్, కాశి బోయిన అయ్యప్ప ప్రభాకర్, కృష్ణ, విజయ భాస్కర్, సుందర్ రావు, జయశీలుడు, క్రిస్టఫర్, మిరియాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామలలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్.

**- సమస్యలు పరిష్కరించుకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం డివిజన్ కమిటీ సభ్యులు దాసరి మహేందర్**

**- సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో హైదర్సాయిపేట గ్రామ సమస్యల పైన సర్వే.**



తిరుమలాయపాలెం. సెప్టెంబర్ 29 నిజం చెప్పుతం న్యూస్,, హైదర్ సాయి పేట గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అన్నారు.

స్థానికైదర్సాపేట గ్రామంలో సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు గ్రామ సమస్యల పైన సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ పాల్గొని సర్వే అనంతరం ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, సైడ్ కాలువ లేకపోవడంతో రోడ్లమీద మురుక్కుని రాగుతున్నాయని ఆయన అన్నారు. భగీరథ వాటర్ మినహా త్రాగునీటి సమస్య గ్రామ ప్రజలు ఇబ్బంది పెడుతుందని ఆయన అన్నారు. వీధిలైట్లు అన్ని బజార్లకు లేవని, లేని బజారులకు వెంటనే పెట్టించాలని అన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల రాలేదని, పెన్షన్స్, రేషన్ కార్డులు రావాల్సిన వాళ్ళు ఇంకా ఊర్లో ఉన్నారని, వారికి వెంటనే రేషన్ కార్డు పెన్షన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే చదువుకున్న యువకులకు ఉపాధి లేదని, ఉపాధి పెండింగ్ బిల్లు సమస్య తీవ్రంగా ఉందని, ఆ పెండింగ్ బిల్డింగ్ వెంటనే చెల్లించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. పైన పేర్కొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే స్పందించాలని, లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం ఆగదని ఆయన సందర్భంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు దాసరి మహేంద్ర మాట్లాడుతూ

ఈ సమస్యల పరిష్కారానికి గతంలోనే కార్యదర్శి అనేకసార్లు వినతిపత్రం అందించమని ఆయన స్పందించండి. మళ్లీ ఇప్పుడు స్పందించకపోతే పంచాయతీ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గాదె వరుణ్, సిపిఎం మండల సోషల్ మీడియా బాధ్యులు నిరుసుల వెంకటేష్, సిపిఎం గ్రామ నాయకులు భూక్య వెంకన్న, వీరభద్రం, జావీద్, అల్లి శ్రీను, అనిత, శ్రీశైలం, విజయ్,నిఖిల్, తదితరులు

# అమ్మవారి సేవ లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నిజం చెపుతాం):– నిజామాబాద్ జిల్లా లో ఇందూర్ నగరం శ్రద్ధానంద్ కొత్త గంజ్ లో నిర్వహించిన మహా అన్నదానం,పూజ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దుర్గా దేవి మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి విజయం పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషముతో దసరా పండగ జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.దుర్గ దేవి విజయానికి గుర్తుగా ప్రజలంతా దేవి నవరాత్రులను భక్తి శ్రద్దలతో నిర్వహిస్తూ ఒక్కో రోజు,ఒక్కో రూపంలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రతేకం అన్నారు.హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పేవిదంగా ఇందూర్ నగరంలో దేవి నవరాత్రులు అంగరంగ వైభోవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ సస్కృతి,సంప్రదాయాలలోబతుకమ్మకు,దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.అమ్మ ఆశీర్వాదంతో ఇందూర్ జిల్లా ప్రజలందరుఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం భవాని స్వాములకు ఎమ్మెల్యే స్వయంగా అన్నప్రాసదములు వడ్డించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భవాని స్వాములు,భక్తులు మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప. గంగారెడ్డి,మార్కెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కమల్ కిషోర్,సెక్రటరీ జ్ మల్లేష్,సళదారులు మాస్టర్ శంకర్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ,బీజేపీ నాయకులు మండల అధ్యక్షులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన వెన్నెపూసల సీతారాములు

పాలేరు, సెప్టెంబర్ 29 ( నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి మండలం కొనాయి గూడెం, నేలకొండపల్లి గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి సూచనలతో సీసీ రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్,జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, మాజీ సర్పంచ్ పెంటమళ్ళ పుల్లమ్మ, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరావు, నల్లాని మల్లిఖార్జున్, మామిడి వెంకన్న, కుక్కల హనుమంతరావు,రాయపూడి నవీన్, జంగం లక్ష్మి నారాయణ,మోర మల్లయ్య, గుండా బ్రాహ్మం, కొమ్మినేని పుష్పమ్మ, కన్నారెడ్డి, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# గోకినేని పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు, సెప్టెంబరు 29 ( నిజం చెపుతాం న్యూస్) గువ్వలగూడెం గ్రామంలో రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల మరణించిన కీర్తిశేషులు గోకినేని పుల్లయ్య కుటుంబ సభ్యులను, గోగినేని సతీష్ శిరీషలను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, గువ్వలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అప్పారావు, మాజీ సర్పంచ్ వంగూరు వెంకటేశ్వర్లు, వైస్ మాజీ సర్పంచ్ కందుల పుల్లయ్య, లిక్కి వీరబాబు, వేముల నాగయ్య, రావూరి చిన్న కోటయ్య, ముప్పాళ్ళ రాజారావు, ముప్పాల వెంకయ్య, జిల్లపల్లి నాగేశ్వరావు, వంగూరి రాములు, వంగూరు మోహన్ రావు, కొలకపొంగు ఏసోబు వెంకయ్య, కొలకపొంగు



వెంకయ్య, కోలేకపొంగు వెంకటరావు,వంగూరి నాగేశ్వరావు, వంగూరు నాగేంద్రబాబు, సుందరయ్య, మాతంగి శ్రీహరి, ఇతరులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారుల నాయకుల ఇబ్బందులను తట్టుకోలేను

**- సు ద్ద వాగు తండా, గ్రామపంచాయతీ బానోత్ ఆర్మీ రవి**

**- కాంగ్రెస్ నాయకుల వల్ల మరో వ్యక్తి కి కూడా ప్రాణభయం**

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 29 నిజం చెపుతాం న్యూస్,, తిరుమలాయపాలెం, మాజీ జవాన్ బానోతు రవి ఆవేదనఇండియన్ ఆర్మీలో 9 సంవత్సరాలు సేవ చేసిన అనంతరం పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు, సోషల్ మీడియా అధ్యక్షుడిగా ఉన్న నేను బానోతు రవి కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న దౌర్జన్యాన్ని తట్టుకోలేని స్థితికి చేరుకున్నాను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అతని అల్లుడు తుంబురు దయాకర్ రెడ్డి, రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి, సుబ్లేడు గ్రామానికి చెందిన రామసాయం నరేష్ రెడ్డి, తిరుమలయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ %–% ఈ ఐదుగురు సుపారీ గ్యాంగ్ ద్వారా నన్ను చంపడానికి పలు మార్లు హత్యాయత్నాలు చేస్తూ విఫలమవడంతో పోలీస్ శాఖను అడ్డం పెట్టుకొని వరుసగా తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు తెగబడ్డారు 10 సెప్టెంబర్, 2025న ఖమ్మం 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో నాపై అక్రమంగా కేసు నమోదు చేసి నాకు తెలియకుండా కోర్టు ద్వారా ఉపసంహరించుకోవడం వారి దౌర్జన్యానికి నిదర్శనం అంతకుముందు జూన్ 24, 2024న మరిపెడ బంగ్లా పోలీస్ స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టగా సుద్దవాగు తండాలో ప్రజాపాలన సభ నాడు మరో తప్పుడు కేసు, కూసుమంచి ఎమ్మెల్యే కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణపై ఫిర్యాదు చేసినందుకు మరో కేసు నమోదు చేయడం నన్ను కూలదోయడానికి పన్నిన కుట్రలకు నిదర్శనం 09 సెప్టెంబర్, 2025న ఖమ్మం రాపర్తి నగర్ సమీపంలో పోలేపాంగు ఉపేందర్ ద్వారా హత్యాయత్నం చేసి విఫలమైన వెంటనే మరోసారి ఖమ్మం 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టించారు ఎస్సై కూచిపూడి జగదీష్ లారీతో గుద్దించి చంపే ప్రయత్నం చేశాడు అంతేకాదు నాపై బెదిరింపు కాల్స్, రికార్డింగ్స్ అన్నీ నా వద్ద ఉన్నాయి మంత్రి పొంగులేటి, అతని అల్లుడు దయాకర్ రెడ్డి, రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి, రామసాయం నరేష్ రెడ్డి, ఎస్సై కూచిపూడి జగదీష్ లాంటి అధికార దౌర్జన్యంతో నేను ప్రాణాలు తీసుకోవాల్సిన పరిస్థితికి చేరుకున్నాను వీరి అరాచకాన్ని తట్టుకోలేక ఈరోజే ఖమ్మం సీపీ ఆఫీస్ ప్రాంగణంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు సిద్ధమయ్యాను 56 సార్లు రక్తదానం చేసి గవర్నర్ అవార్డు అందుకున్న నేను చావాలనుకునే పిరికివాడిని కాదు కానీ ఈ అధికారం అనే దౌర్జన్యాన్ని ఇక భరించలేను



# సుద్దేపల్లి గ్రామంలో బతుకమ్మ సంబరాలు మరియు అన్నదాన కార్యక్రమం

పాలేరు, సెప్టెంబర్ 29 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామంలో సోమవారం బతుకమ్మ సంబరాలు సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాన్ని సుద్దేపల్లి గ్రామ పెద్దల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడియాల శ్రీనివాసరావు, డీలర్ సోమయ్య, గడేపల్లి రామారావు, గ్రామ పెద్దలు, యువతి, యువకులు, పాల్గొని అనేక మంది ప్రజానీకానికి అన్నదాన ప్రసాదములు అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ ముందుగా దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ జగన్మాత అమ్మవారి కనకదుర్గమ్మ ఆశీస్సులు దీవెనలు మన సుద్దేపల్లి గ్రామ ప్రజలకు, మరియు



పరిసర ప్రాంత ప్రజలకు ఎల్లప్పుడు ఉండాలని అమ్మదయతో సుఖశాంతులకు జీవించాలని వారు కోరారు.

# నారాయణపేట శక్తి పీఠంలో వడ్డన సేవ చేసిన సీరియల్ నటిమణి శ్రీమతి సంధ్యారాణి

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 ( నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా కేంద్రములోని శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం – శక్తి పీఠం ఆధ్వర్యములో ప్రారంభమైన శ్రీ దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించడానికి , శక్తి పీఠం అమ్మవారిని దర్శించుకోవటానికి విచ్చేసిన ప్రముఖ తెలుగు సీరియల్ నటిమణి శ్రీమతి సంధ్యారాణి ..శక్తి పీఠం ఆధ్వర్యములో నిర్వహింపబడుతున్న శక్తి పీఠం – అన్నపూర్ణేశ్వరీ నిత్యాన్నదాన సత్రంలో భక్తులకు వడ్డన సేవ చేయడం జరిగింది కేవలం ఉత్సవ సమయాలలో గానీ,అమావాస్య పౌర్ణమి తిథులలో మాత్రమే కాకుండా..... శక్తి పీఠం ఆధ్వర్యములో



ప్రతీరోజు భక్తులకు అన్నదానము చేపట్టడం అత్యంత గొప్ప విషయమని నటి సంధ్యారాణి అభిప్రాయపడ్డారు.

# ఉమ్మడి మిడ్జిల్ మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

సెప్టెంబర్ 29 నిజం చెపుతాం ఊరుకొండ మండల్ లో ఉరకొండ పేట గ్రామంలో ఉమ్మడి మిడ్జిల్ మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మొదటి బహుమతి దాత తిరుమణి బాలరాజ్ గౌడ్. ద్వితీయ బహుమతి దాత. వాగుల్దాస్ నిరంజన్ మాజీ సర్పంచ్ నర్సంపల్లి. వాలీబాల్ క్రీడాకారులకు డ్రెస్ స్పాన్సర్ చేసిన దత్తాత్రేయ శర్మ. ఫైనల్ మ్యాచ్ కి అన్నదానం చేసిన బ్రహ్మయ్య. ఊరుకొండ పేట మాజీ సర్పంచ్ అనిత నాగోజి. మండల బిజెపి నాయకులు శ్రీను. ఆంజనేయులు. ఈ టోర్నమెంట్ కి సహకరించినటువంటి దాతలు భాస్కర్ గౌడ్. షబ్బీర్. అనిల్. శివకుమార్. అదేవిధంగా ఆర్గనైజర్స్ ఎండి ఇబ్రహీం. ఎండి జహీర్. శివ. శివ పాల్గొనడం జరిగింది



# బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు

**- సరస్వతీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 29 ( నిజం చెపుతాం )ఉప్పల్ హెచ్ యం డీఏ లేఅవుట్ లోని బగాయత్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఇంచార్జ్ షామీర్పేట రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి సోమవారం 8వ రోజు సందర్భంగా అమ్మవారు భక్తులకు సరస్వతి దేవి అవతారంలో దర్శనమిచ్చురు అమ్మవారి పూజ అనంతరం మహిళా భక్తులు ఘనంగా లలిత పారాయణం కుంకుమార్చనలు చేశారు ఆలయ ఇంచార్జ్ రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు నోటుబుక్కులను పంపిణీ చేశారు భక్తులకు ఆలయ పూజారి శిర్వ సుమన్ శర్మ ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు సాయిబాబా కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి వచ్చి అమ్మవారికి పూజలు చేసి అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు సాయిబాబా కాలనీ సంక్షేమ సంఘం కమిటీ ముఖ్యఅతిథి పరమేశ్వర్ రెడ్డి శాలువతో సన్మానించారు ఆలయ కమిటీ కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ పూజల ప్రభాకర్ రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి ఏలూరు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సద్దుల బతుకమ్మకు భారీ ఏర్పాట్లు కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 29 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలోనీ బతుకమ్మ పార్కులో సద్దుల బతుకమ్మకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ బ్యాంక్ కాలనీ బతుకమ్మ పార్కులో ప్రజలకు సద్దుల బతుకమ్మకు అన్ని ఏర్పాట్లు చేశామని సంపుకు మరియు విగ్రహాలకు నూతన పెయింటింగ్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ద్వారా లైట్స్ అదేవిధంగా సంపులలో నీళ్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారుబీరప్ప గడ్డ నుండి చుట్టుపక్కల 25 కాలనీల ప్రజలు బతుకమ్మ సంబరాలు పెద్ద ఎత్తున పార్కులో జరుగుతాయని



అన్నారు కార్యక్రమంలో డి ఈ వెన్నెల గౌడ్ ఏ ఈ రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ హార్టికల్చర్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ బాలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉద్యమ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,మాస శేఖర్,బంటి మొదలగువారు పాల్గొన్నారు

# ఎస్టీపీ ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి





**- పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తరలిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 29 (నిజం చెపుతాం) నగరంలో రూ.539 కోట్లతో వివిధ ప్రాంతాల్లో నిర్మించిన సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్(ఎస్టీపీ) ను సీఎం రేవంత్ రెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్యమంత్రి సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి మేయర్ విజయ లక్ష్మి ఆదివారం ప్రారంభించారు. రామంతాపూర్-అంబర్ పేట ప్రాంతంలో నిర్మించిన ఎస్టీపీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. నగరంలో రూ. 3849.10 కోట్లతో కొత్తగా నిర్మించనున్న 39 ఎస్టీపీలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 1878.55 కోట్లతో ప్యాకేజీ-1 లో 16 ఎస్టీపీల నిర్మాణం రూ.1906.44 కోట్లతో ప్యాకేజీ-2 లో 22 ఎస్టీపీల నిర్మాణం రూ. 64.11 కోట్లతో పీపీపీ మోడల్ లో ఒక ఎస్టీపీ నిర్మాణం కార్యక్రమంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఉప్పల్, చర్లపల్లి కార్పొరేటర్లు మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి బొంతు శ్రీదేవి మేడ్చల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ అగ్రికల్చర్ మార్కెటింగ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అగ్రి ట్రైనర్ కానిగంటి లక్ష్మణ్ వర్మ!!

జన్నారం,సెప్టెంబర్ 29,(నిజం చెపుతాం న్యూస్) ఉట్నూరు మండల కేంద్రంలోని కోలాం భవన్ లో ఆర్గానిక్ అగ్రికల్చర్ మార్కెటింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని కోలాం సంఘ రాష్ట్ర కోశాధికారి ఆత్రం ముకుంద రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ మోటివేషన్ స్పీకర్ , ట్రైనర్ కానిగంటి లక్ష్మణ్ వర్మ హాజరయ్యారు.వారు ఆర్గానిక్ వ్యవసాయం మార్కెటింగ్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. యువ రైతులు అందరూ ఆర్గానిక్ వైపు మొగ్గు చూపాలని ఇతరులపై ఆధారపడకుండా అగ్రికల్చర్ మార్కెటింగ్ ద్వారా జీవనోపాధి పొందవచ్చు అని వారు తెలిపారు.ప్రస్తుత జీవనశైలిలో మార్పుల వలన మనిషి యొక్క ఆయుష్షు తగ్గుతుందని,కెమికల్ వ్యవసాయం వలన అలాగే భూమి ఆయుష్ కూడా తగ్గుతుంది అని నేలను కాపాడుకుంటే వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యం అయినటువంటి ఆహారాన్ని పొందవచ్చు అని వారు తెలిపారు.ఐ ఎం సి ఆయుర్వేద ఆర్గానిక్ కంపెనీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఐ ఎం సి ఆథరైజ్ డిస్ట్రిబ్యూటర్ టేకం తులసిరామ్ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కోలామ్ సంఘం మండల అధ్యక్షులు టేకం బాపూరావు,ఆత్రం మోతీరామ్(కోలం కవి),కోడప మోతీరాం,టేకం అయ్యు,ఐఎంసి డిస్టిబూటర్స్ తౌటు అశోక్,ఆత్రం కమల,గుండు స్వరూప,కనక లచ్చు,కల్పన,మమత, మరియు రైతులు,యువ నాయకులు పాల్గొన్నారు.



# 'బాకీ కార్డు'తో రేవంత్ సర్కార్‌ను భరతం పడతాం





**- కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం**
**రోమ్ తగలబడుతుంటే నీరోలా రేవంత్ రెడ్డి తీరు**
**- గల్లీ నుంచి ఢిల్లీ దాకా గులాబదే హవా**
**- ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీఆర్ఎస్ దే విజయం**
**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 29 (నిజం చెపుతాం)తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ సీనియర్ నేత ప్రదీప్ చౌదరికాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ ను భరతం పట్టే బ్రహ్మాస్త్రమన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని, తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్, తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయన్నారు కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు.తెలుగువారి ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటిచెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్లు అలుపెరగని పోరాటం చేసి సాధించుకున్న రాష్ట్రాన్ని, పదేళ్ల పాలనలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.

# కుటుంబ సమేతంగా బాసర ఆలయాన్ని దర్శించుకున్న గౌబోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ సెప్టెంబర్ 29(నిజం చెపుతాం) ప్రముఖ శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానాన్ని ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవి నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు మూల నక్షత్రం సందర్భంగా ఈరోజు మహాగౌరి అలంకరణ సందర్భంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గతంలో కేసీఆర్ బాసర ఆలయ అభివృద్ధి కొరకు రూ. 50 కోట్లు మంజూరు చేశారని కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 10 కోట్లు మాత్రమే వినియోగించి రూ. 40 కోట్లను రద్దు చేయడం సరైన పద్ధతి కాదని ఆ 40 కోట్లను సైతం ఆలయ అభివృద్ధికి వినియోగించాలని అన్నారు.



వీరి వెంట బాసర మండల కన్వీనర్ శ్యామ్, బిద్రేల్లి సర్పంచ్ డిగంబర్ తదితరులు ఉన్నారు.

# ఒక్కోసారి గ్రూప్ 1,2 ఉద్యోగం పొందిన ఘనత

ఇచ్చోడ సెప్టెంబర్ 29,(నిజం చెపుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉయికే నాగేశ్వర్ ప్రభ దంపతులకు ముగ్గురు సంతానం మొదటి కుమారుడు ఉయికే శ్రీనివాస్ మొన్న వెలువడిన గ్రూప్ 1, గ్రూప్ 2 ఫలితాల్లో రెండు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాడు. గ్రూప్ 1 లో ఎంపీడీవో, గ్రూప్ 2 లో ఎక్సైజ్ ఎస్సైగా ఉద్యోగాలకు అయ్యారు. కాగా హైదరాబాదులో సీఎం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, కాలనీవాసులు ఆయనను అభినందించారు.



# ప్రశాంతంగా ముగిసిన అడెల్లి పోచమ్మ జాతర

ఇచ్చోడ సెప్టెంబర్ 29, (నిజం చెపుతాం) ఇచ్చోడ మండల అడేగామ(కే) గ్రామం నుండి శనివారం సాయంత్రం డప్పుల ,భయాలతో అడెల్లి పోచమ్మ దేవస్థానం గంగ నీళ్ళ జాతర కు భక్తులు, భక్తీ శ్రదతో ఉత్సాహం మధ్య, పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లతో ఆదివారం ప్రశాంతంగా ముగిసింది.జాతర ముగింపు సందర్భంగా సంప్రదాయల ప్రకారం,పోచమ్మ తల్లి ఆభరణాలను ఎత్తుకున్నారు. గంగనీల జాతరకు వెళ్లిన వారు ఏఎస్ఐ గంగన్న,బరుకుంట ఉదయ్ కిరణ్, లక్ష్మన్న, సుకుమార్, గణేష్, పోసాని, గంగమ్మ, శంకర్, శ్రీను, నల్లఅభిలాష్, గ్రామస్తులు తదితరులున్నారు.





# దుర్గమ్మకు పూజలు చేస్తున్న మాజీ ఉప సర్పంచ్ రాజు యాదవ్

నేరడిగొండ సెప్టెంబర్ 29(నిజం చెపుతాం) నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామం లో గల దుర్గదేవికి మాజీ ఉప సర్పంచ్ వొర్స రాజు యాదవ్-సుమలత,దంపతులు ఈ రోజు కుటుంబ సభ్యలతో కలసి దుర్గదేవిని పూలమాలతో సత్కరించరు.అనంతరం పూజలో పాల్గొన్నారు.ఇందులో రామేల్లి గణేష్ - కవిత, మరియు గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి-వనమాల,దంపతులు దుర్గదేవికి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం దుర్గదేవి వద్ద కుంకుమ పూజలో గ్రామ మహిళలు పెద్దలు చిన్నలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఇందులో దుర్గాదేవి చైర్మన్ మండల ప్రవీణ్, క్యాషియర్ పిట్ల శ్రీనివాస్, షామా లక్ష్మారెడ్డి, వొర్స రాజేందర్, ఏలేటి జ్ఞానేశ్వర్ రెడ్డి, బండారి శ్రీనివాస్, ఆడెపు రవి, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు



# తర్నం- కే లో వైద్య శిబిరం

నేరడిగొండ సెప్టెంబర్ 29(నిజం చెపుతాం) నేరడిగొండ మండలం లోని తర్మం-కె గ్రామంలో జ్వరాలు సంభవిస్తున్న సందర్భంగా హెల్త్ సుప్రవైజర్ సంతోష్, మరియు స్వర్ణలత హెచ్ ఇ ఓ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది గ్రామంలో జ్వరాలు వచ్చిన వారికి డాక్టర్లు హెల్త్ చెకప్ చేసి రక్తనములను సేకరించి ఇంజక్షన్లు మరియు మందుల పంపిణీ చేశారు డాక్టర్లు రోగులతో మాట్లాడుతూ చుట్టుపక్కల పరిసరాల చుట్టూ మురికినీరు నిలువ లేకుండా చూసుకోవాలని పరిశుభ్రంగా ఉండాలని ఆరోగ్యం పట్ల జాగ్రత్త చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో హెల్త్ సుప్రవైజర్ సంతోష్, మరియు స్వర్ణలత, హెచ్ ఈ ఓ, రవీందర్, హెచ్ఎ నరేందర్,వాణి, ఏ ఎన్ ఎమ్ లు మందుల శ్యామల, గంగామణి, ఆశ ఆనంద తదితరులు ఉన్నారు



# ఎస్సై ఇమ్రాన్ ఖాన్ ను కలిసిన ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి

నేరడిగొండ సెప్టెంబర్ 29(నిజం చెపుతాం) నేరడిగొండ పోలీస్ స్టేషన్ లో ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి నేరేడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్ ను, శాలువాతో సన్మానించారు. రాబోయే సోయాబీన్, పత్తి పంట సీజన్‌లో రైతులకు సంపూర్ణ సహకారం అందించేందుకు ఎఎంసి చైర్మన్ బొడ్డు గంగారెడ్డి నేరడిగొండ ఎస్ఐ ఇమ్రాన్ ఖాన్ ను ఈరోజు ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతుల పంటల రక్షణ, గ్రామాల్లో శాంతి భద్రతా చర్యలపై విస్తృతంగా చర్చించారు. పంటలపై మోసాలు, అక్రమ లావాదేవీలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కూడా ఈ సమావేశంలో సమీక్షించారు ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ గడ్డల నారాయణ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# వినాయక సాగర్ లో దుర్గాదేవి నిమజ్జనా నికి అన్ని ఏర్పాటులను పూర్తి చేయాలి





(జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్) సెప్టెంబర్ 29 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) దుర్గా దేవి నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని దుర్గాదేవి విగ్రహాలను నిమజ్జనం చేసే వినాయక సాగర్ చెరువు (బంగల్పేట్ చెరువు) ను కలెక్టర్ పరిశీలించారు. చెరువుగట్టు వెంబడి రక్షణ కోసం ఏర్పాటుచేసిన బారికేడ్లను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని చెప్పారు. మెరుగైన లైటింగ్ తో పాటు, క్రేన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ఎవరు చెరువులోకి దిగకుండా ఉండేలా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. నిమజ్జనం కార్యక్రమం పూర్తయిన వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్, బంగల్పేట్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు పూజారులు ఘన స్వాగతం పలికారు. మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కలెక్టర్ కు అమ్మవారి ఫోటోను బహుకరించారు. పూజారులు ఆలయ చరిత్రను, విశిష్టతను వివరించారు. దసరా పర్వదినం సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎటువంటి అసౌకర్యాలు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, మహాలక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

ఇచ్చోడ సెప్టెంబర్ 29,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ జిల్లా ఇచోడ మండల కేంద్రంలో మేడిగూడ గ్రామం రాయిసెంటర్ పరిదిలో 09 ఆదిమ తెగల మరియు ఆదివాసీ సంఘాల సమక్షంలో సమావేశము ఏర్పాటు చేశారు .అక్టోబర్ 6న సోమవారం ఇచోడలో జరిగే మహా ర్యాలీ కి సమస్త ఆదివాసీలు పాల్గొనాలని రాయిసెంటర్ పరిదిలో ఉన్న పటేల్ 09 తీగలు ఆదివాసీ సంఘాల బాధ్యుల ఉద్యోగ- ఉపాధ్యాయుల తరుపున విజ్ఞప్తిచేస్తున్నామనీ తెలిపారు. కార్యక్రమంలో మెస్రం శంభు సర్మెడి మేడిగూడ,కోడాపా నగేష్ తుడుండెబ్బ ,కుమారామ్ కోటేశ్వర



ఆదివాసీ సేన,మెస్రం ఆనంద్ రావు (జెస్ )ఆత్రం మహేందర్ తుడుండెబ్బ ,మెస్రం దేవ్ రావు రాయిసెంటర్ మడవీ భీమ్ రావు పటేల్ మేడిగూడ ,సాయం విశ్వనాథ్ , అదేవిధంగా 37 గ్రామాల పటేల్ దేవరీ మహాజన్లు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలు రాజకీయంగా ఎదగాలి



హుజూర్ నగర్,సెప్టెంబర్29,(నిజంచెపుతాం) బీసీ మహిళలు రాజకీయంగా ఎదగాలని సామాజికంగా రాజకీయంగా విద్య ఉ ద్యోగాలలో మహిళా లు ఎదిగినప్పుడే సమాజంలో 50 శాతం ఉన్న బీసీలకు సముచిత న్యాయం జరిగినట్లు అవుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం మేళ్లచెరువు గ్రామంలో బిసి సంక్షేమ సంఘం మేళ్లచెరువు మహిళా అధ్యక్షురాలు ఆలేటి నవ్య అధ్యక్షతనమహిళ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బీసీ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని దానిలో భాగంగానే అతి త్వరలో బీసీ శిక్షణ తరగతులు కార్యక్రమాన్ని హుజూర్నగర్ నియోజకవర్గంలో ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వతంత్రం వచ్చి 70 ఏళ్లు దాటినప్పటికీ బీసీ మహిళలు అనేక విషయాలు వెనుకబడి ఉన్నారని వాళ్లని చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా అనేక సామాజిక కార్యక్రమాల్లో బిసి మహిళల్ని భాగస్వామ్యం చేసే కార్యక్రమం చేపడుతున్నాం అన్నారు. ప్రతి వార్డులో మహిళా కమిటీలు ఏర్పాటు చేసి మేళ్లచెరువు గ్రామంలో బిసి మహిళలను ఒక శక్తివంతంగా తయారు చేసే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. అనంతరం మేళ్లచెరువు గ్రామంలోని 13వ వార్డు అధ్యక్షురాలుగాపసుపులేటి లక్ష్మి, 14వ వార్డు ఉపాధ్యక్షులుగా లంకెమల్ల కామేశ్వరమ్మ, కొలగాని వెంకటరమణ , 15 వార్డ్ యూత్ అధ్యక్షుడిగా కొలగాని శివ, ఐదవ వార్డు మహిళా అధ్యక్షురాలుగా తమ్మిశెట్టి వెంకమ్మ, ఐదవ వార్డు యూత్ మహిళా అధ్యక్షులుగా ఉప్పతల వీర కుమారి, ఆరో వార్డు మహిళా అధ్యక్షులు వేముల అన్నెమ్మ గారి నీ నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు బిసి మహిళా సంఘం నాయకులు 14 వార్డు అధ్యక్షులు కంచి అమ్మాజీ, లంకెమల్ల సీతమ్మ మరియు బీసీ సంఘం నాయకులు పసుపులేటి రామారావు, జల్లా నారాయణ గారు తదితరులు పాల్గొన్నారు.

# నందిగుండం దుర్గామాత ను దర్శించుకున్న ఎంపీ గోడం నాగేష్

సెప్టెంబర్ 29 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్‌లోని నందిగుండం దుర్గ మాత ఆలయాన్ని ఎంపీ గోడం నాగేష్ ప్రత్యేక పూజలు చేశారు. దసరా ఉత్సవాల్లో భాగంగా భక్తుల సౌకర్యాలను ఆయన నీ పర్యవేక్షించారు.



ఆలయ ప్రాంగణం, సమీపంలో భక్తులకు తాగునీరు, ఆహారం, రోడ్డు వ్యవస్థ వంటి ఏర్పాట్లు ఏ విధంగా ఉన్నాయో ఎంపీ పరిశీలించారు. ప్రస్తుతం ఉత్సవాల్లో 8వ రోజు సరస్వతి దేవి అవతారము జరుగుతున్న సందర్భంగా, ప్రతిరోజూ అన్నదానం నిర్వహించడం విశేషం.

వేల సంఖ్యలో భక్తులు ప్రతిరోజూ అన్నదానంలో పాల్గొంటున్నారు. భక్తుల సౌకర్యాల కోసం ఆలయ కమిటీ వారు నిరంతర పర్యవేక్షణ సేవలు అందిస్తున్నారు.




అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఎంపీ నాగేష్ అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, వేల మంది చుట్టుపక్కల గ్రామాలను నుండి భక్తులు వస్తున్నారని వారి కోసం తాగునీరు, , అన్న ప్రసాదము రోడ్ల మరమ్మత్తులు వంటి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో నందిగుండం దుర్గామాత వ్యవస్థాపకులు వెంకటయ్య చారి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదారి నరహరి, ఆలయ కమిటీ సభ్యులు నరసింహ చారి, ఇతర భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం గ్రీవెన్స్ డే లో ఎస్పీ

సెప్టెంబర్ 29 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది




పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

# ఇ.సి విన్యాసాలతో విశ్వసనీయత సాధ్యమా?

%భారత ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా) విశ్వసనీయత కోల్పోతున్నదని ప్రపంచ వ్యాపితంగా మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. బీహార్‌లో 'సర్' తతంగంతో మొదలైన ఈ చర్చ ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కర్ణాటకకు సంబంధించి ముందుకు తెచ్చిన వాస్తవాలతో మరింత తీవ్ర రూపం దాల్చింది. ఇందుకు సమాధానం ఇవ్వకపోగా ఇ.సి రాహుల్ గాంధీపైన దాడి ప్రారంభించింది. గడువులు విధించి బెదిరింపులకు దిగింది. మరో వైపున బిజెపి అధినేతలు అధికార ప్రతినిధులు ఇ.సి కన్నా తీవ్రంగా దాన్ని సమర్థించే పని మొదలుపెట్టారు. ఆ విధంగా అనుమానాలకు ఆజ్యం పోస్తున్నారు. ఉదాహరణకు ఇటీవల లండన్ పర్యటన సందర్భంలో రాహుల్ ఫైనాన్షియల్ టైమ్స్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ మొదటిసారిగా దేశంలో ఎన్నికల ప్రక్రియ సందేహాస్పదమై పోయిందనీ, ప్రజల ఆమోదం లేనివారు అధికారం చేపట్టడానికి సాధనమవుతున్నదనీ విమర్శించారు. ఆ వెంటనే బిజెపి నేతలు ఇది దేశ వ్యతిరేకమైన చర్యగా ధ్వజమెత్తారు. ఓట్ చోర్, ఓట్ చోర్‌కీ చౌకీదార్, ఓటు దొంగలకు ఇ.సి రక్షణ వంటి ఆయన నినాదాలు రాజకీయ సంచలనానికి దారితీస్తుంటే అటు బిజెపి రాజకీయంగానూ ఇ.సి చట్ట భాషలోనూ ఎదుర్కోవడానికి తంటాలు పడుతున్నాయి. వాస్తవానికి ఎన్నికల సంఘం ఏం చేసినా అన్ని పార్టీలనూ కలుపుకొని, చర్చించి చేయవలసి వుంటుంది. కానీ ప్రస్తుతం అలాంటివేమీ లేకుండా కేవలం ఏకపక్షంగా ముందుకు పోతున్నది. బిజెపి తప్ప మిగిలిన అన్ని పార్టీలూ వ్యతిరేకిస్తున్నాయంటేనే అది ఎవరికి మేలు చేసే విధంగా వుందో అర్థమైపోతుంది. ఆఖరుకు ఆరెస్సెస్ కూడా మరింత బాహాటంగా ఇ.సి ని వెనకేసుకు వచ్చింది. దేశంలో జనాభా పొందిక మారిపోకుండా చూడటంలో ఇ.సి పాత్ర కీలకమైందని ప్రశంసలు కురిపించింది. కానీ ప్రతిపక్షాల పైన ఇలాంటి ఎన్ని దాడులు చేసినా ఇ.సిపై విమర్శలు ఆగకపోగా కొత్త కొత్త ఆధారాలు లభిస్తున్నాయి. కర్ణాటకలోని మహదేవ్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గంలో ఓట్ల తొలగింపునకూ బిజెపి విజయానికి సంబంధం వుందని రాహుల్ వాదించారు. అలాగే అలండ్ నియోజకవర్గంలో 6018 ఓట్ల తొలగింపు కోసం కుట్రపూరితంగా దరఖాస్తులు అందాయని ఆయన సాక్ష్యాధారాలు మీడియాకు అందజేశారు. కాంగ్రెస్ అక్కడ అధికారంలో వుంది గనక తాము కోరినా ఇ.సి నుంచి సరైన సమాధానం రాలేదని కూడా వెల్లడించారు. దీనిపై జరగాల్సిందేమిటి? స్వతంత్ర ఎన్నికల పరిశీలకుడు యోగేంద్ర యాదవ్ చక్కగా వివరించారు. మీ యంత్రాంగం లోపభూయిష్టంగా వుంది. తప్పు పేరుతో లేని ఫోన్ నెంబర్‌తో ఒక వ్యక్తి వేల ఓట్ల తొలగింపు కోరవచ్చునని తేలింది. ఆ పని చేసిన వ్యక్తి ఎవరో, పూర్వాపరాలేమిటో తేల్చడానికి ఇ.సి ఎందుకు సహకరించడంలేదు? అని యాదవ్ ప్రశ్నించారు. ఆన్‌లైన్ ద్వారా ఏ వ్యక్తీ ఓట్ల తొలగింపు చేయలేదని ఎన్నికల సంఘం చెబుతున్న మాట ఎంతవరకూ సరైందో తేల్చడం ఎలా? ఒకవైపున మేమే ఈ విషయంలో మొదట ఫిర్యాదు చేశామని ఇ.సి అంటున్నది. ఏ తప్పూ జరక్కపోతే మీరెందుకు ఫిర్యాదు చేయాల్సి వస్తుంది? అని యాదవ్ నిలదీస్తున్నారు. మీరు ఎఫ్ఐఆర్ దాకా వెళ్లి వుంటే రాష్ట్ర సిఐడి 18 లేఖలు రాసినా ఎందుకు జవాబివ్వలేదు? ఆ వివరాలు పంచుకోవడానికి అభ్యంతరమేమిటి? అంటూ యోగేంద్ర యాదవ్ గుప్పిస్తున్న ప్రశ్నలు అర్థవంతమైనవి. తోసిపుచ్చలేనివి. ఆ దొంగ దరఖాస్తులు ఏ నెంబర్ నుంచి వచ్చాయో చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపైనే వుందన్నది నిస్సందేహం. రాహుల్ గాంధీపై రాజకీయ దాడి చేసినా, రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం పవిత్రత గురించి బిజెపి సుద్దులు చెప్పినా ఎవరూ తీవ్రంగా తీసుకోరు. ఎందుకంటే సుప్రీంకోర్టుతో సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలపైన రోజూ దాడి చేస్తున్నది బిజెపినే. ఈ మధ్యనే ఉపరాష్ట్రపతి విషయంలో కూడా ఏం చేశారో చూశాం. కర్ణాటక కన్నా ముందు బీహార్‌లో 'సర్' తతంగంతో ఈ వివాదం మొదలైంది. వాస్తవానికి రాజ్యాంగంలో 'సర్' ఊసే లేదు. ఎన్నికల సంఘం నిబంధనల్లోనూ 'సర్'కు ఇంత ప్రాధాన్యత లేదు. బీహార్ 'సర్'పై సుప్రీంకోర్టు కూడా సందేహాలు సవాళ్లు లేవనెత్తింది.

# సినిమాలుగా నేను చిన్నప్పుడు విన్న కథలు



నేను చిన్నప్పుడు విన్న కథలతో సినిమా రూపొందుతుందని ఎప్పుడూ అనుకోలేదని, అలా తెరకెక్కిన 'కాంతారా' సినిమా విజయం అందుకోవడం ఆనందాన్నిచ్చిందని నటుడు జూనియర్ ఎన్టీఆర్ అన్నారు. ఆ చిత్రానికి ప్రీక్వెల్‌గా వస్తున్న 'కాంతార చాప్టర్ 1' కూడా సూపర్‌హిట్ అవుతుందని జోస్యంచెప్పారు. హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్‌లో ఆదివారం నిర్వహించిన చిత్రం ప్రీరిలీజ్ వేడుకకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసిమ మాట్లాడారు.దాదాపు నాకు మూడేళ్ల వయసు న్నప్పుడు.. అమ్మమ్మ కుందాపుర సమీపంలోనే మన ఊరు ఉండేదని చెప్పేది. ఆ ఊరికి సంబంధించిన కథలే అమ్మమ్మ చెప్పేది. ఆ కథలు నాకెంతో నచ్చేవి. ఇలా నిజంగానే జరుగుతుందా? అని నాకెన్నో సందేహాలు ఉండేవి. గుళిగ, పంజుర్లి గురించి తెలుసుకోవా లనిపించేది. నేను విన్న ఆ కథలతో ఓ దర్శకుడు సినిమా తెరకెక్కిస్తాడని అనుకోలేదు. నా సోదరుడు రిషబ్‌శెట్టి దాన్ని సాధ్యం చేశాడు.నేను బాల్యంలో విన్న కథలను తెరపై చూసి ఆశ్చర్యపోయా. దాని గురించి మాటల్లో చెప్పలేను. కథ తెలిసి నేనే ఇలా అయిపోతే.. కొత్తగా తెలుసుకున్న వారు ఏమయ్యారో అదే 'కాంతార' ఫలితం' అని పేర్కొన్నారు. 'రిషబ్‌శెట్టి అరుదైన దర్శకుడు, నటుడు ఆయన ప్రతిభ 24 విభాగాలను డామినేట్ చేస్తాడు. 'కాంతార'ను ఈ స్థాయిలో తెరకెక్కించడం మరెవరి వల్ల సాధ్యమయ్యేది కాదు. మా అమ్మను ఉడుపి కృష్ణుడి ఆలయానికి తీసుకెళ్లాలనేది ఎప్పటి నుంచో నా కోరిక.



## మా ఇద్దరి ఫొటోలూ పక్కపక్కనే అతికించేదాన్ని

శివానీ నాగరం సుహాస్ హీరోగా నటించిన 'అంబాజీపేట మ్యారేంజ్ బ్యాండ్' చిత్రంతో పరిచయమైంది. తొలి సినిమానే మంచి విజయాన్ని అందుకుంది. ఇటీవల చిన్న సినిమాగా వచ్చిన 'లిటిల్ హార్ట్స్' బ్లాక్‌బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. మౌళి హీరోగా నటించిన ఈ సినిమా తర్వాత శివాని క్రేజ్ మరింత పెరిగింది. దీంతో నెట్టింట ఈ అమ్మడు ఫొటోలు, వీడియోలు, ఇంటర్వ్యూ సందడి చేస్తున్నాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను చెప్పిందీ యంగ్ బ్యూటీ. ముఖ్యంగా తన అభిమాన హీరో గురించి శివానీ చెప్పిన ముచ్చట్లు ముచ్చటగొలిపేలా ఉన్నాయి."నాకు సూపర్ స్టార్ మహేశ్‌బాబు అంటే చాలా ఇష్టం. చిన్నప్పుడు ఆయన ఫొటోలు న్యూస్ పేపర్‌లో వస్తే వాటిని కట్ చేసి దాచుకునేదాన్ని. ఆ ఫొటోలన్నీ ఓ బుక్‌లో అతికించుకునేదాన్ని. ఆయన ఫొటోలను నా ఫొటోల పక్కన అతికించేదాన్ని. మా అమ్మ అవి చూసి ఏంటని అడిగితే ఆర్ట్‌అండ్‌క్రాఫ్ట్ క్లాస్ వర్క్ అని చెప్పేదాన్ని. అంతేకాదు మహేశ్‌బాబు పేరు కింద శివాని నాగరం అని రాసి ఫ్లేమ్స్ వేసేదాన్ని. 'లవ్' కానీ, 'మ్యారేజ్' కానీ రావాలని నా పేరులో కొన్ని అక్షరాలు యాడ్ చేసేదాన్ని" అంటూ సిగ్గుపడుతూ చెప్పింది శివానీ.

## గోదారి గట్టుపైన ప్రేమ సంగమం



'మేమ్ ఫేమస్'తో స్ట్రాంగ్ డెబ్యు చేసిన న్యూ ఏజ్ యాక్టర్ సుమంత్ ప్రభాస్ 'గోదారి గట్టుపైన' సినిమాతో అలరించబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ బ్యానర్‌పై అభినవ్ రావు నిర్మిస్తున్నారు. సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతుండగా, నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తోంది. జగపతిబాబు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కి మంచి స్పందన వచ్చింది. మేకర్స్ ఈ మూవీ ఫస్ట్ బ్రీజ్‌ను రిలీజ్ చేశారు.లైట్‌హౌస్‌పైకి తన ప్రేమికురాలిని తీసుకెళ్లిన హీరో, గోదావరి సముద్రంలో కలిసిపోయే అద్భుత దృశ్యం చూపించే సన్నివేశంతో వీడియో ప్రారంభమవుతుంది. 'ఇదే సంగమం.. ఇక్కడే గోదారి సముద్రంలో కలుస్తుంది. ప్రకృతి ఎంత విచిత్రమైందో కదా. మంచినీరు ఉప్పునీరు వేరువేరు తత్వాలు అయినప్పటికీ రెండు ఒకటిగా కలిసిపోతున్నాయి. మనుషులు కూడా ఇలా భేదాభిప్రాయాలు లేకుండా ఒకటిగా కలిసిపోతే ఈ మత భేదాలు అనేవి ఉండవు కదా' అని సుమంత్ ప్రభాస్ చెప్పిన డైలాగ్ అందరినీ ఆకట్టుకుంది.

## పెద్ది నుంచి స్పెషల్ పోస్టర్



రామ్ చరణ్ తన 18 ఏళ్ల కెరీర్లో ప్రతిష్టాత్మక పాత్రల్లో ఒకటిగా నిలిచే 'పెద్ది'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఉప్పెన ఫేమ్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహించిన ఈ చిత్రం రగ్గడ్ రూరల్ బ్యాక్ డ్రాప్ లో అద్భుతమైన కథతో వుండబోతోంది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీకపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతిబాబు, దివ్యేందుశర్మ కీలక పాత్రల్లో కనిపిస్తారు.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది, రామ్ చరణ్, ఇతర ప్రధాన తారాగణం షూటింగ్ లో పాల్గొంటున్నారు. త్వరలో ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ను విడుదల చేయనున్నారు. 'చిరుత' 2007, సెప్టెంబర్ 28 విడుదల)తో చిత్రపరిశ్రమలో అరంగేట్రం చేసిన చరణ్ 18 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ 'పెద్ది' టీమ్ ఆ సినిమా నుంచి ఓ స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు.ఈ పోస్టర్ చరణ్ ని మాస్, ఇంటెన్స్ లుక్లో ప్రజెంట్ చేస్తోంది. రైల్వే ట్రా ఒంటరిగా నిలబడి, భుజంపై బ్యాక్ప్యాక్ వేసుకుని, వేళ్ల మధ్య బీడీతో చరణ్ మాస్ వైబ్ అదిరిపోయింది. ఏఆర్ రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు.

## దసరా రోజు ధనపిశాచి విడుదల



టాలీవుడ్ హీరో సుధీర్ బాబు, బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రానికి ఉమేశ్ కుమార్ బన్సాల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్హల్, నిఖిల్ నందా నిర్మాతలు.పౌరాణిక ఇతివృత్తాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో దివ్య ఖోస్లా, శిల్పా శిరోధ్కర్, ఇంద్రకృష్ణ, రవి ప్రకాశ్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, శుభలేఖ సుధాకర్ వివిధ పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్‌కు మంచి ఆదరణ లభించింది. ఇటీవల ఫస్ట్ ట్రాక్ గా రిలీజ్ అయిన 'సోల్ ఆఫ్ జటాధార'కూ మంచి స్పందన వచ్చింది.

## ఇకపై దర్శకత్వం కూడా..



విభిన్నమైన పాత్రలతో అలరి స్తున్నారు నటి వరలక్ష్మి

శరత్‌కుమార్. ఇప్పుడామె తన కెరీర్‌లో మరో అడుగు ముందుకువేశారు. చిత్ర పరిశ్రమలో నిర్మాతగా, దర్శకురాలిగానూ ప్రయాణం మొద లుపెట్టనున్నారు. తన సోదరి పూజా శరత్‌కుమార్‌తో కలిసి దోస డైరీస్ బ్యానర్‌ను ప్రారంభిస్తున్నారు. ఈ బ్యానర్‌పై తొలి చిత్రంగా 'సరస్వతి' టైటిల్‌తో ఆసక్తికరమైన థ్రిల్లర్‌ను శనివారం ప్రకటించారు.అంగ్లంలో రాసి ఉన్న 'సరస్వతి' టైటిల్‌లో 'ఐ' అనే అక్షరం ఎరుపు రంగులో హైలైట్ చేయబడి, సినిమా ఇంటెన్సిటీని ప్రజెంట్ చేస్తోంది. టైటిల్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచింది. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి ప్రధాన పాత్రలో నటించగా, ప్రకాశ్‌రాజ్, ప్రియమణి, నవీన్‌చంద్ర ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: తమన్‌బీ కెమెరా: ఏఎం ఎడ్విన్ సకేబీ ఎడిటర్: వెంకట్ రాజేన్‌బీ ఆర్ట్: సుధీర్ మాచర్ల.